بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 8

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

20 ఫిబ్రవరి 2020, 25 జమాదిఉస్సాని 1441, హి.ఖ, 20 తబ్లీఘ్ 1399, హి.శ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اَلَّذِیۡنَ اسۡتَجَابُوۡا لِلّٰہِ وَالرَّسُوۡلِ مِنۡۢ بَعۡدِ مَاۤ اَصَابَہُمُ الۡقَرۡحُ ؕ لِلَّذِیۡنَ اَحۡسَنُوۡا مِنۡہُمۡ وَاتَّقَوۡا اَجۡرٌ عَظِیۡمٌ ۚ (آل عمران:173)

“గాయపడిన తరువాత కూడ అల్లాహ్‌ను, ప్రవక్తను అనుసరించిన వారిలో సత్కార్యములు చేసి ధర్మబద్ధముగా వ్యవహరించిన వారికి గొప్ప ప్రతిఫలమున్నది. ’

(ఆలే ఇమ్రాన్: 173)

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సుగుణాలు పరిశీలించినప్పుడు, అనుభవంతో పరీక్షించినప్పుడు అవన్నియు సంపూర్ణ స్థాయిని కల్గియున్నాయని నిర్ధారించడం జరుగుతుంది.**
**కేవలం మాటల వరకే పరిమితం గాకుండా అందుకు నిదర్శనాలు కూడ మన ముందు ఉన్నాయి. ఏ విధముగానైతే లెక్కలు వాటి సూత్రాలు సరైనవని, నమ్మకమైనవని విశ్వసించుతామో అదే విధముగా అనగా రెండు రెండ్లు నాలుగు అనే విధముగానే మనం వాటిని నిరూపించగలము.**
**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉత్తమ సుగుణాలు:

అందరికి సంపూర్ణ ఆదర్శవంతుడు మరియు అందరికి నిదర్శనం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరే. సుగుణాలన్నింటిలో పరిపూర్ణులు. అందుకోసమే వారి ఘనతను గూర్చి ఇన్నక ల అలా ఖుల్కిన్ అజీమ్ (ఖలమ్: 5) అని కొనియాడబడడం జరిగింది.

ఒక సమయంలో వారి స్పష్టమైన వాకుచాతుర్యం ఒక వర్గాన్ని చిత్రానికి గురి చేస్తూ ఆశ్చర్యపరుస్తుండగా, మరొక సమయంలో విల్లు, ఖడ్గాలు చేత బట్టుకొని యుద్ధ మైదానంలో తమ వీరత్వమును ప్రదర్శించసాగిరి. దాన గుణ రీత్య బంగారు కొండలను కూడ ఖర్చుచేసిరి. దయాగుణంలో తన వైభవమును చూపుతూ తన ప్రాణశత్రువులను కూడ క్షమించి వేసిరి. మొత్తానికి అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా అసాధారణమైన, పరిపూర్ణ ఆదర్శంను చూపించినాడు. వీరి ఉదాహరణ ఒక గొప్ప వైభవోపేతమైన మహావృక్షమును పోలినట్లుండెను. ఆ వృక్షము నీడలో మానవుడు సేద తీరుచూ దానిప్రతి భాగంనుండి తన అవసరాలను తీర్చుకున్నట్లుండును. దాని ఫలములు, దాని పుష్పములు, దాని తోలు, దాని వేర్లు మొత్తానికి అన్ని ప్రయోజన కరమే అగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అంతటి మహా వృక్షముతో పోల్చబడిరి. కోడి రెక్కల క్రింద దాని పిల్లలు రక్షణ పొంది నట్లుగా హుజూర్ (స) నీడలో కోట్లాది సంఖ్యలో మానవజాతి రక్షణ పొందుతుంది. యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంలో ఉన్నవారిని వీరులు అనేవారు. ఎందుకనగా వారు చాలా భయంకర స్థానములో యుద్ధం చేసేవారు. సుబ్‌హానల్లాహ్! ఎంతటి గొప్ప వైభవము. ఉహద్ యుద్ధమును చూడుము ఖడ్గాలతో ఖడ్గాలు పోరాడపడుచున్నాయి. అనుచరుల సామర్థ్యంను మించిన ఎంతో భయంకరమైన యుద్ధం జరుగుతుంది. కాని ఈ వీరుడు ఎంతో ధైర్యముతో ముందుకువెళ్ళుచూ యుద్ధం చేస్తూనే ఉన్నాడు. ఇందులో అనుచరుల తప్పిదమేమి లేదు. అల్లాహ్ తాలా అనుచరులను మన్నించెను. ఒక విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరత్వమును ప్రదర్శింప జేయుటకే అల్లాహ్ తాలా ఇలా చేసి యుండవచ్చును. ఒకవైపు వీరోచితంగా యుద్ధము జరుగుచున్నప్పటికి మరోవైపు నేనే ముహమ్మద్‌ను, అల్లాహ్ సందేశహరుడను అని హుజూర్ (స) ప్రవకృత్వ ప్రకటన చేయుచుండిరి. హుజూర్ (స) నొసటిపై 70కి పైగా గాయాలు అయినట్లు చెప్పుకోవడం జరుగుతుంది. గాయాలన్ని సాధారణమైనవే. ఇది గొప్ప వీరత్వం.

మరొక సమయంలో హుజూర్ (స) వద్ద ఖైసర్ మరియు కిస్రా రాజుల వద్ద లేనన్ని మేకలు, గొర్రెల మందలు ఉండేవి. హుజూర్ (స) వాటిన న్నింటిని ఒక యాచకుడికి ఇచ్చివేసిరి. ఒకవేళ తమ వద్ద లేకున్నచో ఏ విధముగా వారు (స) దానం చేసేవారు. ఒకవేళ అధికారమే లేకున్నచో మరి మక్కాలో మరణశిక్షకు అర్హులైన వారిపై ప్రతీకారం తీర్చుకోకుండా ఏ విధముగా క్షమించగలిగారు. వారు అనుచరులకు, స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మరియు ముసల్మాను మహిళలను ఎన్నో విధాలుగా బాధించిరి, హింసించిరి. అలాంటి వారు ఎదురు పడినప్పుడు “లా తస్రీబ అలైకుముల్ యౌమ్” నేను మిమ్ములను ఈ రోజు క్షమించాను అని ప్రకటించిరి. ఒకవేళ ఇలాంటి అవకాశం లభించనిచో మరి ఏ విధముగా హుజూర్ (స) గారి ఇంత గొప్ప క్షమాగుణం బహిర్గతమయ్యేది?. ఇంత గొప్ప వైభవం కేవలం హుజూర్ (స)కే ప్రత్యేకించ బడింది. హుజూర్ (స)లో కనిపించని ఒక్క సుగుణాన్నైనా చూపగలరా?. అది కూడ క్రమ క్రమముగా దాని ఉచ్ఛస్థాయిని అధిగ మించకుండా ఉన్నటువంటి గుణమును చూపగలరా?.

హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం జీవితంను అధ్యాయణం చేసిన తరువాత వారి సుగుణాలన్ని అంతరంగికములోనే ఉన్నాయని చెప్పవలసి వస్తుంది. దుష్ట యూదులకు యూదుల ప్రభుత్వంలో కూర్చొనుటకు కుర్చీలు అనుమతించబడేవి. వారి బృందాలను చూసి రోమన్ ప్రభుత్వం వారిని గౌరవించేది. పైగా మసీహ్‌ని ఇబ్బందులకు గురి చేసేది. కాని మసీహ్ జీవితంలో ఏనాడు కూడ వారికి అధికారం లభించి, ప్రతీకారం తీర్చుకొను అవకాశం ఉండి శత్రువులు ఎదురుపడినప్పుడు వారిని క్షమించారనే విషయం మనకు ఎక్కడైన కనిపిస్తుందా?. కాని అందుకు భిన్నముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సుగుణాలను పరిశీలించినప్పుడు, అనుభవంతో పరీక్షించినప్పుడు అవన్నియు సంపూర్ణ స్థాయిని కల్గియున్నాయని నిర్ధారించడం జరుగుతుంది. కేవలం మాటల వరకే పరిమితం గాకుండా అందుకు నిదర్శనాలు కూడ మన ముందు ఉన్నాయి. ఏ విధముగానైతే లెక్కలు వాటి సూత్రాలు సరైనవని, నమ్మకమైనవని విశ్వసించుతామో అదే విధముగా అనగా రెండు రెండ్లు నాలుగు అనే విధముగానే మనం వాటిని నిరూపించగలము. కాని మరే ప్రవక్త అనుచరులు ఈ విధముగా నిరూపించి చూపలేరు. అందుకే హుజూర్ (స)ఉదాహరణను ఒక మహా వృక్షముతో పోల్చడం జరిగింది. దాని వేర్లు, తోలు, ఫలములు, పుష్పములు, ఖాండము అన్ని ప్రయోజనకరమైనవి, శ్రేష్టమైనవి, విశ్రాంతిని కల్పించునవి, సంతోషమును పంచునవి.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 114-117, ఖాదియాన్ 2018).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

ముస్లేహ్ మౌవూద్ దినోత్సంను పురస్కరించుకొని హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి జుమా ప్రసంగం 2018ని ఇక్కడ ప్రచురించడం జరుగుతుంది. పాఠకులు ప్రయోజనం పొందగలరని ఆశిస్తూ...

ఈ రోజులలో జమాఅత్లు ముస్లేహ్ మౌవూద్ మహోత్సవము గూర్చి సభలు నిర్వహించుచున్నవి. అల్లాహ్ తాలా సందేశమునందుకొని ఒక కుమారుని జన్మ గురించి 20 ఫిబ్రవరి తేదిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రకటించిరి. దీని గురించి ఒక కర పత్రమును కూడ ప్రచురించిరి. అందులో అనేక విశిష్టతలను గూర్చి పేర్కొనిరి. ఈ కర పత్రము ఫిబ్రవరి 20, 1886 తేదిన ముద్రించబడెను. నేను తెల్పినట్లు ఈ రోజును పురస్కరించుకొని అవకాశము ఉన్న ప్రతి చోట 20 ఫిబ్రవరి తేదిన ముస్లేహ్ మౌవూద్ మహోత్సవము జరుపుకుంటారు. అవకాశము లేనిచోట తదుపరి తేదిలలో జరుపుకుంటారు.

హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని జన్మించినందున కాకుండా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక గొప్ప భవిష్యవాణి పూర్తి అయినందున ముస్లేహ్ మౌవూద్ మహోత్సవమును జరుపుకోవడం, సభలు నిర్వహించడం జరుగుతుంది. ముస్లీహ్ మౌవూద్ మహోత్సవమును జరుపుకున్నప్పుడు ఇతర ఖలీఫాల రోజులను ఎందుకు జరుపుకోవడం లేదని కొందరు అడుగుచున్నారు. కనుక ఈ రోజు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) పుట్టిన రోజు కాదని నేను ఈ వివరణ ఇచ్చినాను. వారు 12 జనవరి 1889 తేదిన జన్మించిరి.

ఈ కొద్ది పాటి వివరణ తరువాత నేడు నేను ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి గురించి కొన్ని విషయాలను తెలుపుతాను. అన్నిటి కంటే ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పదములలోనే ఈ భవిష్యవాణిని ప్రవేశ పెట్టుతాను. ఈ భవిష్యవాణి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (ర) గురించేనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనల ద్వారా తెలియుచున్నది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) అభిప్రాయము కూడ ఇందుకు అనుగుణముగానే యుండెను. ఈ భవిష్యవాణి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (ర) గురించేనని మరి కొందరు మహానుభావులు కూడ అభిప్రాయపడిరి. దీనికి సంబంధించిన వివిధ ప్రత్యేకతలు ఉండెను. లక్షణములుండెను. ఈ లక్షణములు ఈ విధముగా పూర్తి అయినవి. జమాఅత్ సభ్యులు, జమాఅతేతరులు ప్రస్తావించిరి, భావించిరి. దీని గురించి కొన్ని ఉదాహరణలను నేను వివరింతును.

అన్నిటి కన్న ముందు నేను భవిష్యవాణి పదాలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పదాలలో వినిపించెదను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

ఈ అంశంకు సంబంధించిన భవిష్యవాణి నేడు ఫిబ్రవరి 20, 1886 ఇస్లామీయ తేది ప్రకారం 15 జమాది ఉల్ అవ్వల్, సమయము సందర్భమును అనుసరించి సంక్షిప్తమైన పదాలలో భవిష్యవాణిని పేర్కొనడం జరుగుతుంది. పూర్తి వివరణ తదుపరి సంచికలో లిఖించబడును. ఇన్షా అల్లాహ్. అనగా తరువాత కాలంలో. వారిట్లు తెల్పిరి:

" సర్వాధికారి, గౌరవోపేతుడు, అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ జల్ల షాఅనహు తన సువార్తవాణి ద్వారా నన్ను ఇట్లు సంభోదించెను. నీవు నన్ను యాచించిన విధముగానే నేను నీకొక కరుణా ప్రపూర్ణ సంకేతమును ఇచ్చెదను. కనుక నేను నీ విన్నపములన్నింటిని ఆలకించితిని, నీ దుఆలన్నింటిని నా కరుణా స్వభావంతో ఆమోదించితిని, నీ ఈ ప్రయాణం (అనగా హోషియార్పూర్ మరియు లుధియానా ప్రయాణము) ను నీ కొరకు శుభకరముగా చేసితిని. కనుక ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును. ఓ విజేయుడా, నీకు శాంతి చేకూరుగాకా!. అల్లాహ్ ఇట్లు తెలిపెను. జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయటపడుదురు. తద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఫలితముగా సత్యము తన శుభములన్నింటితో వెలుగొందును, అసత్యం తన సర్వ అశుభములతో పరుగిడును. ప్రజలు నేనే సర్వాధికారుడినని, కోరినది చేయగల సమర్థుడనని గ్రహించెదరు. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూసే వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. అపరాధుల దారి బహిర్గతమగును. కనుక నేను నీకు ఒక శుభవార్తనిచ్చుచున్నాను. ముఖవర్చస్సు, పవిత్రత గల ఒక బాలుడిని నీకు ప్రసాదించెదను. ఒక మేథో మథస్సు గల సేవకుడు (బాలుడు) నీకివ్వబడును. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జనించును. అతి సుందరుడు, పావనుడైన బాలుడు మీ అతిథిగా వచ్చును. అతని నామము అన్మవాయీల్, బషీర్ అని గలదు. అతనికి పరిశుద్ధ ఆత్మనివ్వబడును. అతడు మలిన రహితుడు. అతడు దైవ తేజస్సు గలవాడు. ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు. అతనికి తోడుగా అనుగ్రహం ఉండును. అతని రాకతోనే అది వచ్చును. అతడు ఆడంబరుడై, వైభవోపేతుడై, సుసంపన్నుడై ఉండును. అతడు ప్రపంచమునకు వచ్చి తన ప్రాణదాత నైజము, పరిశుద్ధాత్మ శుభములతో అనేకులకు రోగముల నుండి స్వస్థత కల్పించును. అతడు దైవోచ్చరుణుడు. ఎందుకనగా దేవుని దయ, అభిమానం అతనిని స్మరణోచ్చ వచనముగా పంపెను. అతడు చాలా మేధావుడు, వివేకవంతుడు. హృదయ గంభీరుడై, అంతర్గత, బహిర్గత విద్యల ప్రావీణ్యుడై ఉండును. అతడు మూడును నాలుగు చేయును. (దీని అర్థం తెలియలేదు) సోమవారము అతి శుభప్రదమైన సోమవారమగును. మజ్హరుల్ అవ్వలి వల్ ఆఖిరి మజ్హరుల్ హఖ్ఖి వల్ ఆలాయి కఅన్నల్లాహ్ నజ్జల మినస్సమాయి. అతని అవతరణ చాలా శుభ ప్రదమైనదిగా, అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగును. ప్రకాశం వెదజల్లును. అల్లాహ్ తన సమ్మతమైన సువాసనతో అతనికి పరిపూర్ణతను నొసంగెను. మేము అతనిలో మా ఆత్మను వేయుదుము. దేవుని అండ అతనికి ఎల్లప్పుడు ఉండును. అతడు త్వరత్వరగా పెరుగును. బందీల విమోచనమునకు అతడు కారకుడగును. అతని కీర్తి భూమి అంచుల వరకు వ్యాపించును. జాతులు అతనితో శుభములు పొందును. వకాన అమ్రన్ మఖ్జియా అప్పుడు తమ ఆత్మ బంధువు ఆకాశము వైపుకు తీసుకోబడును.

**(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 647)**

ముస్లేహ్ మౌవూద్ను గూర్చిన భవిష్యవాణి పదాలు ఇవి. మరల హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ ఖలీఫతుల్ మసీహుస్సానిని గూర్చి ఈ భవిష్యవాణిని ఆధారం చేసుకొని మరల ఇట్లు తెల్పిరి:

నా మొదటి కుమారుడు మరణించినప్పుడు బుద్ధిలేని మౌల్వీలు, వారి మిత్రులు, క్రైస్తవులు, హిందువులు అతని మరణము పట్ల అమితానందము వ్యక్తపర్చిరి. ఫిబ్రవరి 20, 1886 తేది నాటి భవిష్యవాణిలో కొందరు కుమారులు మరణింతురని చెప్పబడినట్లు పదే పదే వారికి తెలుపడమైనది. కనుక బాల్యములో ఒక బాలుడు తప్పక మరణించవలసి ఉండెను. అయినను వారు నిందారోపణను వీడలేదు. అప్పుడు అల్లాహ్ తాలా నాకు మరొక కుమారుని శుభవార్త నిచ్చెను. నా ఆకుపచ్చ రంగు కరపత్రములోని 7వ పుటలో ఆ రెండవ కుమారుని పుట్టుక శుభవార్త గలదు. రెండవ బషీర్ ప్రసాదించబడును. అతని రెండవ నామము మహమూద్ అని పెట్టబడును. అప్పటి వరకు అనగా సెప్టెంబర్ 1, 1888 వరకు అతడు జన్మించలేదు. కాని అల్లాహ్ తాలా వాగ్దానము ప్రకారము అతడు నిర్ణీత గడువులోపు తప్పక జన్మించును. భూమ్యాకాశములు అతలాకుతలం కావచ్చును, కాని అతని వాగ్దానములు దాటవు. మరల ఇట్లనిరి. ఈ ఆకుపచ్చ ప్రకటనలోని 7వ పుట వ్యాఖ్యాలను అనుసరించి జనవరి 1889న ఒక కుమారుడు జన్మించెను అతనికి మహమూద్ అని నామకరణం చేయడమైనది. అల్లాహ్ తాలా కృపానుసారం ఆ కుమారుడు నేటి వరకు జీవించే ఉన్నాడు. అతనికి నేడు 17 సంవత్సరాలు.

(హఖీఖతుల్ వహీ, రూహానీ ఖజాయిన్, సంపుటి 22, పుట 373-374)

నేను ముందు తెల్పినది ప్రారంభపు రచనలలో నుండి సేకరించినది. ఆ తరువాత మరల వారు (అ) హఖీఖతుల్ వహీలో కూడ వ్రాసిరి. ఈ విషయంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆధారములు అధికముగా గలవు. కాని నేను ఇతర ఆధారాలకు బదులుగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) దృష్టిలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి)గారికి ఎలాంటి స్థానము, స్థాయి ఉండేదో తెల్పు ఒక కథనంను మీ ముందు ప్రస్తావించెదను.

హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం కరపత్రములను చదవగా వాగ్దాత కుమారులు మియాఁ గారేనని అనగా హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ అని తనకర్థమైనట్లుగా యస్సర్నల్ ఖుర్ఆన్ బాలశిక్ష రచయిత హజ్రత్ పీర్ మన్జూర్ ముహమ్మద్ గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) మరణానికి ఆరు నెలలు ముందు వారితో తమ అభిప్రాయమును వెల్లడించిరి. అందుకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) ఇట్లనిరి: మాకు ఇంతకు ముందే ఈ విషయం తెలుసు. మేము మియా గారితో ఎంత మర్యాదగా వ్యవహరిస్తామో, వారిని ఎంతగా గౌరవిస్తామో మీరు చూడరా?. ఆ పీర్ గారు ఈ పదాలనే వ్రాసి ధృవీకరించాలని కాగితము అందించిరి. దానిపై హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ ఇట్లు వ్రాసిరి. ఈ పదాలను నేను సోదరులైన పీర్ మన్జూర్ ముహమ్మద్ గారితో అన్నాను. అనంతరం సంతకం చేసిరి. ఇది సెప్టెంబర్ 10, 1913 తేది నాటి విషయం.

వారిట్లనిరి. మరుసటి రోజు అనగా సెప్టెంబర్ 11, 1913 తేదీన హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ గారు ఇంట్లో మంచముపై పడుకొని ఉండిరి. నేను కాళ్ళు నొక్కడం మొదలు పెట్టినాను. కొంత సమయం వరకు వారు ఏమి మాట్లాడలేకుండిరి. ఆ తరువాత వారు అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ స్వయముగా ఇట్లనిరి. (10వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

గత కొన్ని జుమా ప్రసంగాలనుండి హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్(రజి) ప్రస్తావన కొనసాగుచున్నది. నేడు వారిని గుర్చిన చివరి భాగమును ప్రస్తావించబడును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత అన్సార్ తమలో ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోదలచిన వారిలో వీరి పేరు కూడ గలదని ప్రత్యేకంగా చెప్పుకుంటారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) గారు కూడ ఈ విషయాన్ని సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ప్రస్తావించడం జరిగింది. అన్సార్‌లు వీరిని ఖలీఫాగా ఎన్నుకొనుటకు చాలా వరకు ప్రయత్నించారు.

హమీద్ బిన్ అబ్దుర్రహ్మాన్ (రజి) ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన సమయంలో హజ్రత్ అబూబకర్ (రజి)మదీనా మునవ్వర శివారులో వుండిరి. వారు (రజి) మదీనాకు చేరుకున్న తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖముపై నుండి వస్త్రమును ప్రక్కకు జరిపి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును ముద్దాడిరి. ఆ తరువాత ఇట్లనిరి. నా తల్లిదండ్రులు మీకు అంకితంగాను! మీరు ప్రాణాలతో ఉన్నప్పుడు, ప్రాణాలు కోల్పోయినప్పుడు రెండు స్థితులలోను పవిత్రులుగానే ఉన్నారు. ఆ తరువాత మరల ఇట్లనిరి. ఖాబా సంరక్షకుని ప్రమాణం! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించారు.

అనంతరం హజ్రత్ ఉమర్ (రజి) ఖలీఫాగా ఎన్నుకొనబడినప్పుడు మదీనా రహదారిలో ఒక సారి హజ్రత్ ఉమర్ రజి కు హజ్రత్ సాద్ (రజి) తారసపడిరి. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ (రజి) సాద్! మాట్లాడు అనగా, నీ ఓ ఉమర్ ! నీవే మాట్లాడుము అని హజ్రత్ సాద్ (రజి) అనిరి. వారి ఇరువురి మధ్య ఈ విధముగా సంభాషణ జరిగింది. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) మీరు ఇంతకు ముందున్నట్లే ఇప్పుడు కూడ వున్నారా? అని ప్రశ్నించగా, అవును నేను అలాగే వున్నాను, నీకు ఖిలాఫత్ లభించింది కదా? అని సాద్ సమాధానమిస్తూ తిరిగి ప్రశ్నించిరి.

ఖిలాఫత్ నుండి దూరముండడం అనేది ఒక వ్యక్తి గౌరమును పెంచదు. మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా తెల్పిరి. “ఈ మస్జిద్‌లోనే” బహుశా వారు (రజి) మస్జిద్ అక్సాలో జుమా ప్రసంగంచేస్తుండవచ్చును. “ హజ్రత్ ఖలీఫా అవ్వల్ రజి ఇట్లనే వారు. ఖలీఫాకు మొదటి శత్రువు ఎవరో మీకు తెలుసా? అనంతరం వారు స్వయముగా ఇట్లు తెలిపిరి. ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (రజి) ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదవండి. అతనికి ఇబ్లీస్ శత్రువుగా వుండెనని మీకు తెలిసిపోవును.

జమాఅత్ రాజకీయము అనగానే జమాఅత్‌నకు రాజకీయముతో సంబంధేమేమున్నదని ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడిరి కావచ్చును. సాధారణముగా “రాజకీయము” అనే పదానికి మన భాషలో, మన భాషలోనే కాకుండా అన్నిచోట్ల ప్రతికూల అర్థమును తీసుకుంటారు. వాస్తవానికి ఈ పదం ప్రతికూలంగానే అధికముగా ఉపయోగించబడుతుంది. కొంత మంది రాజకీయ నాయకులు ఈ పదానికి మచ్చతెచ్చారు. అనగా తొలిగించడం, చేర్చుకోవడం, నష్టాన్ని కల్గించడం, సరైన విధానంలో పని చేయకపోవడం వంటి అర్థానిచ్చు విధముగా వ్యవహరించారు. కాని నిఘంటువులో మాత్రం ఈ పదానికి వ్యవస్థను నడిపించు పద్ధతి, దుష్కార్యములను నివారించుటకు వ్యవస్థను ఏర్పాటు చేయుట, వివేకము, తెలివితో పరిపాలన కొనసాగించుట, అంతర్జాతీయ వ్యవహారములను సరియైన పద్ధతిలో నడిపించు ప్రతిభ కలిగి ఉండుట అనే అర్థాలు గలవు.

కనుక ఖిలాఫత్ బైఅత్ చేయకున్నను మానవుడు ఇస్లామీ వ్యవస్థలో తమ స్థాయిని నిలబెట్టుకొవచ్చునని భావించుట ఇస్లామీయ సంఘటనలు, బోధనకు వ్యతిరేకం. ఇటువంటి భావములు కలిగి వున్న వ్యక్తి బైఅత్ భావనను ఇసుమంతైనా అర్థము చేసుకున్నాడని నేను భావించను.

ఇప్పుడు నేను ఇద్దరు మృతుల గురించి ప్రస్తావింతును. వారి జనాజ నమాజ్ కూడ చదివింతును. ఇన్ షాఅల్లాహ్.

మొదటి వారు గౌ॥ సయ్యద్ ముహమ్మద్ సర్వర్ షా గారు. వీరు సదర్ అన్జుమన్ అహ్మదియ్యలో సభ్యులుగా కూడ వుండిరి. 8 జనవరి తేదీన 85 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. اناللهوانااليهراجعون రెండవ జనాజ నమాజ్ గౌ॥ షౌకత్ గౌహర్ గారిది. వీరు డా॥ లతీఫ్ అహ్మద్ ఖురైషీ ఆఫ్ రబ్వా గారి సతీమణి. కీ॥ శే॥ మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారి కుమార్తె. 5 జనవరి తేదీన రబ్వాలో 77 సం॥ల వయసులో మృతి చెందిరి. اناللهوانااليهراجعون.

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ.17 జనవరి 2020 ( 17 సులహ్ 1399 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతుహు లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

గత కొన్ని జుమా ప్రసంగాలనుండి హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్(రజి) ప్రస్తావన కొనసాగుచున్నది. నేడు వారిని గుర్చిన చివరి భాగమును ప్రస్తావించబడును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత అన్సార్ తమలో ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోదలచిన వారిలో వీరి పేరు కూడ గలదని ప్రత్యేకంగా చెప్పుకుంటారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) గారు కూడ ఈ విషయాన్ని సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ప్రస్తావించడం జరిగింది. అన్సార్‌లు వీరిని ఖలీఫాగా ఎన్నుకొనుటకు చాలా వరకు ప్రయత్నించారు. పైగా వీరు అన్సార్‌లకు నాయకులుగా వ్యవహరించసాగిరి. హజ్రత్ అబూబకర్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడినప్పుడు ఒక విధముగా చూసినచో అన్సార్‌ల అభిప్రాయము వలన తామే ఎన్నుకోబడవలసిన వాడినని వీరు కొంచెం తడబాటుకు లోనైరి. ఈ విషయము గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు చాలా వివరంగా తెలిపిరి. దీని ఆధారముగానే ఖిలాఫత్ ప్రాముఖ్యతను కూడ చాటి చెప్పిరి. కావున ఈ విషయమును ప్రస్తావించుట నేను ఎంతో అనివార్యమని భావిస్తున్నాను. ఇది ఇప్పుడెంతో అవసరమైన విషయము కూడ. దాని కంటే ముందు నేనొక చరిత్రాత్మక పంక్తిని కూడ మీముందు ప్రస్తావించెదను.

హమీద్ బిన్ అబ్దుర్రహ్మాన్ (రజి) ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన సమయంలో హజ్రత్ అబూబకర్ (రజి)మదీనా మునవ్వర శివారులో వుండిరి. వారు (రజి) మదీనాకు చేరుకున్న తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖముపై నుండి వస్త్రమును ప్రక్కకు జరిపి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును ముద్దాడిరి. ఆ తరువాత ఇట్లనిరి. నా తల్లిదండ్రులు మీకు అంకితంగాను! మీరు ప్రాణాలతో ఉన్నప్పుడు, ప్రాణాలు కోల్పోయినప్పుడు రెండు స్థితులలోను పవిత్రులుగానే ఉన్నారు. ఆ తరువాత మరల ఇట్లనిరి. ఖాబా సంరక్షకుని ప్రమాణం! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ (రజి) మరియు హజ్రత్ ఉమర్ (రజి) ఇరువురు త్వరత్వరగా బనూ సాఅదకు చెందిన సఖీఫా తెగవద్దకు చేరుకొనిరి. వీరు ఇరువురు అక్కడికి చేరుకున్న తరువాత హజ్రత్ అబూబకర్ (రజి) సంభాషించడం ప్రారంభించిరి. కొని వారు హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హుతో కలిసి సఖీఫా బనూ సాయిదహ్‌కు వెళ్ళిరి. అక్కడికి చేరుకున్న తర్వాత హజ్రత్ అబూబకర్ (రజి) సంభాషించడం ప్రారంభించిరి. హజ్రత్ అబూబకర్ (రజి) అన్సార్‌లను గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో అవతరించిన విషయాలన్నింటిని వదిలిపెట్టకుండా గుర్తుచేసిరి. ఆ తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్‌ల ప్రాధాన్యతను గూర్చి తెల్పిన విషయాలను కూడ గుర్తుచేసిరి. ఆ తరువాత “ ఒకవేళ ప్రజలు ఒక లోయ నుండి ప్రయాణిస్తూ, అన్సార్‌లు మరొక లోయ నుండి ప్రయాణించినచో

నేను అన్సార్‌లు ప్రయాణిస్తున్న లోయలో నుండే ప్రయాణించెదను" అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్తావించిన విషయాన్ని వారు (రజి) గుర్తుచేసిరి. అనంతరం హజ్రత్ సాద్ (రజి)ను ఉద్దేశిస్తూ హజ్రత్ అబూబకర్ (రజి) ఇట్లనిరి. ఓ సాద్! ఖిలాఫత్‌నకు ఖురైష్‌లు అర్హులని, ప్రజలలో పుణ్యాత్ములందరు ఖురైష్‌లలోని సత్పుర్షులను అనుసరించెదరని, ప్రజలలో మోసగాళ్ళందరు ఖురైష్‌లలోని మోసగాళ్ళను అనుసరించెదరని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినప్పుడు నువ్వు కూర్చొని వున్న విషయము నీకు తెలియదా?. బదులుగా హజ్రత్ సాద్ ఇట్లనిరి. మీరు నిజమే చెప్పారు. మేము మంత్రులము, మీరు రాజులు. ముస్నద్ అహ్మద్ హంబల్‌లో ఒక హదీసున్నది. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 01, పుట 158-159, ముసన్నిద్ అబూబకర్ సిద్దీఖ్ హదీస్ 18, ప్రచురణ దారుల్ హదీస్ ఖాహిర 1994)

తబ్ఖాతుల్ కుబ్రాలో ఈ విషయమును గూర్చి ఇలా వ్రాసి యున్నది. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తర్వాత హజ్రత్ అబూబకర్ (రజి) "ప్రజలు నా బైఅత్ చేశారు, మీ జాతి వారు కూడ నా బైఅత్ చేశారు, కావున మీరు కూడ వచ్చి బైఅత్ చేయగలరు" అని హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్(రజి) కు సందేశము పంపిరి. అందుకు సాద్ (రజి) "అల్లాహ్ ప్రమాణముగా! నేను నా విల్లులో నున్న బాణములన్నిటిని ప్రజలపై విసరనంత వరకు నేను బైఅత్ చేయనని ఆపై నా జాతివారిలో నావెంట ఉన్నవారితో మరియు నా కుటుంబ సభ్యులలో నా వెంట ఉన్నవారితో కలసి నీతో యుద్ధం ఎందుకు చేయకూడదని " వారు సమాధానము పంపిరి. అనగా వారు బైఅత్ చేయుటకు తిరస్కరించిరి. ఈ విషయము హజ్రత్ అబూబకర్ (రజి)కు తెలియగా బషీర్ బిన్ సాద్ (రజి)ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా! వారు తిరస్కరించారు, తిరస్కరణకే కట్టుబడి యున్నారు. వీరిని మీరు హతమార్చదలచినను వారు మీ బైఅత్ చేయరు. వారి కుటుంబ సభ్యులను మరియు వారి తెగవారిని హతమార్చనంత వరకు వారిని హతమార్చలేము. ఖజ్‌రజ్ తెగవారిని హతమార్చనంత వరకు మనం వారి కుటుంబ సభ్యులను, వారి తెగవారిని హతమార్చలేము. ఔస్ తెగవారిని హతమార్చనంత వరకు ఖజ్‌రజ్ తెగవారిని హతమార్చలేము. కావున మీరు వారిని దండించడానికి ప్రయత్నించకండి. ఎందుకనగా వాస్తవం బహిర్గతమైనది. కావున వారు మీకు ఎలాంటి నష్టము కలిగించలేరు. పైగా వారి జాతిలో అధికులు మీ బైఅత్ చేశారు. కావున వారొక్కరు తిరస్కరించినంత మాత్రమున జరిగే నష్టమేమిలేదు. ఒకవిధముగా వారు ప్రస్తుతం ఒంటరి వారిగానే ఉందురు అని సలహానిచ్చిరి. అందుకు హజ్రత్ అబూబకర్ (రజి) హజ్రత్ బషీర్ (రజి) స్వీకరిస్తూ వారి గురించి ఆలోచించడం విడిచి పెట్టిరి.

అనంతరం హజ్రత్ ఉమర్ (రజి) ఖలీఫాగా ఎన్నుకొనబడినప్పుడు మదీనా రహదారిలో ఒక సారి హజ్రత్ ఉమర్ రజి కు హజ్రత్ సాద్ (రజి) తారసపడిరి. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ (రజి) సాద్! మాట్లాడు అనగా, నీ ఓ ఉమర్ ! నీవే మాట్లాడుము అని హజ్రత్ సాద్ (రజి) అనిరి. వారి ఇరువురి మధ్య ఈ విధముగా సంభాషణ జరిగింది. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) మీరు ఇంతకు ముందున్నట్లే ఇప్పుడు కూడ వున్నారా? అని ప్రశ్నించగా, అవును నేను అలాగే వున్నాను, నీకు ఖిలాఫత్ లభించింది కదా? అని సాద్ సమాధానమిస్తూ తిరిగి ప్రశ్నించిరి. మరల వారు (రజి) "మంచిది నీకు ఖిలాఫత్ లభించినది. అనేకులు నీ బైఅత్ కూడ చేశారు. కాని నేను ఇంకా నీ బైఅత్ చేయలేదు అని తెల్పుచూ అల్లాహ్ ప్రమాణము! మీ మిత్రుడు అనగా హజ్రత్ అబూబకర్ (రజి) మాకు, మీకంటే అధికముగా ఇష్టం. హజ్రత్ ఉమర్ (రజి)తో హజ్రత్ సాద్ (రజి) నీ కంటే అబూబకర్ (రజి) నాకు ఎక్కువ ఇష్టమని తెల్పిరి." ఆ తరువాత హజ్రత్ సాద్ (రజి) " దేవుని ప్రమాణం! నా పొరుగువాడిగా నీవు ఉండుటకు నేను ఇష్టపడను" అని హజ్రత్ ఉమర్ (రజి)తో అనిరి. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) "మంచిది. తమ పొరుగువారిని ఇష్టపడని వారు వారి నుండి దూరంగా వెళ్ళిపోవడమే ఉత్తమం " అని సలహా ఇచ్చిరి. అందుకు హజ్రత్ సాద్ (రజి) ఇది చెప్పవలసిన విషయం కాదని, అనగా నేను చేసి చూపిస్తాను అని, ఆపై నీ కంటే ఎక్కువగా నన్ను గౌరవించు వారి వద్దకే నేను వలస వెళ్ళిపోవుచున్నానని సమాధానమిచ్చిరి. ఆ తరువాత కొన్ని రోజులు గడవక ముందే హజ్రత్ సాద్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ ప్రారంభ హయాంలో సీరియాకు వలస పోయిరి. ఇది అత్తబ్ఖాతుల్ కుబ్రాకు చెందిన ఆధారము. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 312, సాఅద్ బిన్ ఉబాదహ్, దారుల్ అహయా అత్తొరాసుల్ అరబి 1996).

హజ్రత్ సాద్(రజి) హజ్రత్ అబూబకర్(రజి) బైఅత్ చేసినారనే ప్రస్తావన కూడ మనకు లభిస్తుంది. واتبع القوم على البيعة وبايع سعد అనగా ప్రజలు వంతులవారీగా హజ్రత్ అబూబకర్(రజి) బైఅత్ చేసిరి, హజ్రత్ సాద్ (రజి) కూడ బైఅత్ చేసినారు. ఈ ప్రస్తావన ఇలా తిబ్రి చరిత్రలో వ్రాసి యున్నది. (తారీఖే తిబ్రి సంపుటి 3, పుట 266, ... దారుల్ ఫికర్ బెహ్రూత్ 2002).

మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు తెల్పిన వివరణలో వాటిలో ఎందుకు ఖిలాఫత్ బైఅత్ చేయాలి?, ఖిలాఫత్ స్థానము ఏమిటి?, హజ్రత్ సాద్ (రజి) అలా చేయుటకు గల కారణమేమిటి? అనే విషయాలు కూడ గలవు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు తమ ఒక జుమా ప్రసంగంలో ఇట్లు తెలిపిరి." రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత ఖిలాఫత్ గురించి అనుచరులలో విభేదములు ఏర్పడినవి. ఖిలాఫత్ తమ హక్కుగా, తామే నాగరీకులమని, చివరికి ఒకరు ముహాజిర్ల నుండి ఖలీఫాగా ఎన్నుకోబడినచో మరొకరు అన్సార్‌లలో నుండి ఎన్నుకోబడాలని అన్సార్‌లు భావించసాగిరి." అనగా ఇద్దరు ఖలీఫాలు ఎన్నుకోబడాలని భావించసాగిరి. "మరోవైపు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ వంశానికి చెందిన వారైనందున ఖిలాఫత్‌ను తమ హక్కుగా బనూ హాషిమ్ వారు భావించసాగిరి. ముహాజిర్లు కూడ ఖురైష్‌ల నుండే ఒకరు ఖలీఫాగా ఎన్నుకోబడాలని భావించసాగిరి. ఎందుకనగా అరబ్ వాసులు ఖురైష్‌లను కాకుండా మరెవరి మాటను వినుటకు ఇష్టపడరు. కావున వారు ఒక వ్యక్తిని ప్రత్యేకముగా సూచించకుండా ప్రజలే ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోవాలని ఆలోచించసాగిరి. " అనగా ఎన్నికల ప్రక్రియ ద్వారా ఎన్నుకోబడాలని భావించసాగిరి. " ముసల్మానులు ఎవరినైతే ఎన్నుకుంటారో వారే దేవుని ఖలీఫాగా భావించబడుదురు. వారు ఈ విషయాన్ని అందరి ముందు ప్రస్తావించగా అన్సార్‌లు మరియు బనూ హాషిమ్ తెగకు చెందిన వారందరు ఈ విషయాన్ని అంగీకరించిరి. కాని ఒక అనుచరునికి మాత్రం ఈ విషయము అర్థము కాలేదు. ఆ అనుచరుడు ఎవరనగా అన్సార్‌లు తమలోనుండి ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోదలచిన వారు. అందుకే బహుశా వారు ఈ ఆలోచనను తమ అవమానంగానైన భావించి ఉండవచ్చు లేదా ఆ సలహా వారికి అర్థం కాకపోయి ఉండవచ్చును." కారణం ఏదైన కావచ్చును." అందుకని వారు నేను హజ్రత్ అబూబకర్ (రజి) బైఅత్ చేయనని ఖచ్చితముగా తెలియజేసిరి. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ (రజి) పలికిన పలుకులు చరిత్రలో చాలా స్పష్టముగా జాగ్రతపర్చడం జరిగింది. వారు (రజి) ఇట్లనిరి. اُقتلوا سعد అనగా సాద్‌ను హత్య చేయండి. కాని స్వయముగా హజ్రత్ ఉమర్ (రజి) సాద్ (రజి)ను హతమార్చ లేదు, మరొకరితో హత్యచేయించలేదు. కొందరు భాషా పండితులు "అతనిని బహిష్కరించండి" అనే భావాన్ని వ్యక్తపర్చుటకే హజ్రత్ ఉమర్ (రజి) అలా పలికినట్లు వ్రాసారు. అంతేగాకా మరి కొన్ని చారిత్రాత్మక గ్రంథాలలో హజ్రత్ సాద్ (రజి) క్రమం తప్పకుండా మస్జిద్‌కు వచ్చేవారని, తమ నమాజ్‌లను వేరుగా సల్పుకొని తిరిగి వెళ్ళిపోయేవారని, ఏ అనుచరుడు కూడ వారితో మాట్లాడేవారు కాదని కూడ పొందుపర్చడం జరిగింది. కావున హతమార్చబడడం అనగా బహిష్కరించడం, జాతి నుండి వెలివేయడం అనే అర్థాలు కూడ వచ్చును. (ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 16, పుట 81-82, జుమా ప్రసంగం ఫిబ్రవరి 1, 1935)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు సాద్ బిన్ ఉబాదహ్ (రజి)ను గూర్చి మిక్కిలి వివరముగా తెల్పుచూ ఇట్లనిరి. నేను చదివి వినిపించినటు వంటి పై జుమా ప్రసంగంను ఆధారము చేసుకొని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇలా తెల్పిరి. " నేను గత జుమా ప్రసంగంలో ఒక అన్సారి అనుచరుడిని గూర్చి ప్రస్తావించాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత అన్సార్‌లు తమవైపు నుండి వారిని ఖలీఫాగా ప్రకటించాలని చూశారు. కాని ముహాజిర్లు, ప్రత్యేకించి హజ్రత్ అబూబకర్ (రజి) ఇలాంటి ఎన్నిక వలన ఇస్లామీయ సమాజానికి ఎలాంటి ప్రయోజనం చేకూరదని, ఇలాంటి ఎన్నికను ముసల్మానులు ఎన్నడు ఇష్టపడరని అనగా అన్సార్‌లో నుండి ఖలీఫాను ఎన్నుకోవడంను ఇష్టపడరని తెలుపగా అన్సార్‌లు మరియు ముహాజిర్లు ముహాజిర్లలో నుండే ఒకరిని ఖలీఫాగా ఎన్నుకొనుటకు సుముఖతను చూపిరి, ఆపై అంగీకారమును తెల్పిరి. అలా అందరు ఏకగ్రీవంగా హజ్రత్ అబూబకర్ (రజి)ను ఖలీఫాగా ఎన్నుకొనిరి. అన్సార్‌ల విషయంలో ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. అలా జరుగడం ప్రయోజనంకరం కాదని హజ్రత్ అబూబకర్ (రజి) మరియు ఇతర అనుచరులు కూడ అన్సార్‌లకు నచ్చజెప్పిరి. అలా చివరికి ముహాజిర్లలో నుండి ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోవాలని ఒక అభిప్రాయానికి వచ్చారు, ఆ తరువాత హజ్రత్

అబూబకర్ (రజి)ను ఖలీఫాగా ఎన్నుకోవడం కోసం అందరు సంఘీభావంను తెలిపారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇలా తెల్పిరి. ఆ సమయంలో నేను సాద్ (రజి) బైఅత్ చేయుటకు వెనుకాడినాడని, అందుకు హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అనుహు اُقتلوا سعدا అని తెలిపెను. అనగా సాద్‌ను హతమార్చుము. కాని సాద్ (రజి)ను స్వయముగా ఉమర్ (రజి) హతమార్చలేదు, మరే ఇతర అనుచరుడు కూడ హతమార్చలేదు. పైగ హజ్రత్ సాద్(రజి) హజ్రత్ ఉమర్(రజి) ఖిలాఫత్ వరకు బ్రతికేయున్నారు. నేను పై పేరలో తెల్పినట్లుగా హజ్రత్ సాద్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ కాలం వరకు సజీవంగానే ఉన్నారు. ఆపై హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ఖిలాఫత్‌కాలంలోనే వారు సిరియాలో మృతి చెందారు. వారు స్వయముగా సిరియాకు వలస వెళ్ళిపోయారు. అక్కడే వారు మృతి చెందారు. ఈ విషయాన్ని ఆధారము చేసుకొని వారిని ఎవరు హతమార్చ లేదని, హత్య చేయడమనగా వాస్తవానికి వారిని హత్య చేయడం కాదని, వారిని బహిష్కరించడమని చరిత్రకారులు నిరూపించారు. పైగా అరబి భాషాలో ఖతల్ అనే పదానికి అనేక అర్థాలు ఉన్నాయి. ఉర్దు భాషలో ఖతల్ అనే పదాన్ని శారీరికంగా హతమార్చడానికే ఉచ్చరించినను అరబి భాషలో మాత్రం ఆ పదానికి అనేక అర్థాలు ఉన్నాయని, కావున వాటిని అనేక విధాలుగా ఉపయోగిస్తారని తెలుపడం జరిగింది. కావున ఆ అర్థాలలోనే ఒక అర్థం బహిష్కరించడం. కావున నిఘంటువేత్తలు మాత్రం హజ్రత్ ఉమర్ (రజి) హతమార్చమని ఉచ్చరించిన పదానికి అసలైన అర్థం వారిని బహిష్కరించడం, వారిని వదిలివేయడం, వారితో మాట్లాడకుండా ఉండడం అని ప్రస్తావించారు. ఒకవేళ హతమార్చడమే సరైనచో అందరి కంటే ఎక్కువ ఉద్రేకము గల వ్యక్తి అయినా హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు స్వయముగా వారిని ఎందుకు హతమమార్చ లేదు?. అనుచరులలో ఏ అనుచరుడు వారిని ఎందుకు హతమార్చలేదు?. కావున తెలియునదేమనగా హజ్రత్ ఉమర్ (రజి) వారిని హతమార్చలేదు, పైగా హజ్రత్ ఉమర్ (రజి) కాలములో కూడ హజ్రత్ ఉమర్ (రజి) వారిని హతమార్చలేదు. హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ కాలం తరువాత వరకు కూడ హజ్రత్ సాద్ (రజి) ప్రాణాలతో ఉన్నట్లుగా మరి కొన్ని కథనాల ద్వారా తెలుస్తుంది. ఏ అనుచరుడు కూడ ఈ మధ్య కాలంలో వారిపై చేయి కూడ ఎత్తలేదు. కావున ఈ సంఘటణల ద్వారా మనకు ఖతల్ అనగా ఇక్కడ బహిష్కరించడమనే తెలుస్తుంది. అంతేగాని నిజానికి వారిని హతమార్చడం కాదు. మొత్తానికి ఆ అనుచరుడు ఇతర అనుచరులకు దూరంగా ఉండేవారు. అలా సాద్ (రజి) ఇతర అనుచరులతో దూరమైపోయారు. గాని ఒక్కరు కూడ వారిపై చేయి ఎత్తలేదు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు మరల ఇట్లనిరి. స్వప్నములో కూడ ఒకరిని హతమైనట్లు చూచినచో బహిష్కరణ, బైకాట్‌గా భావించబడునని నేనొక ఉదాహరణను కూడ ఇచ్చాను. మొత్తానికి వారు తమ జుమా ప్రసంగంను గూర్చి తెల్పినారు. మరల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. ఈ ఖుత్బా ప్రసంగం తర్వాత ఒక మిత్రులు నాకొక విషయాన్ని ఈ విధముగా తెల్పిరి. ఒక వ్యక్తి ఈ మిత్రునితో సాద్(రజి) బైఅత్ చేయకున్నను వారిని సలహాలలో చేర్చుకునే వారని అన్నారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. హజ్రత్ సాద్ (రజి)ను గూర్చి ఉచ్చరించిన ఈ వ్యక్తి మాటలకు రెండు అర్థములు గలవు. ఒకటి అతడు నా మాటను తిరస్కరించెను. అనగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) నింఘటువు ప్రకారం హతమార్చబడడంను గూర్చి తెల్పిన భావం సరికాదని ఖండిచినట్లు లేదా అలాంటి ఏ ఘటన చోటుచేసు కోలేదని తెల్పుచున్నాడు, లేదా బైఅత్ చేయకపోవడం పెద్ద పాపం కాదని భావిస్తున్నాడు. రెండవది లేదా ఖిలాఫత్ బైఅత్ చేయకపోవడం పెద్ద నేరమేమి కాదని నిరూపించాలని చూస్తున్నాడు. ఎందుకనగా హజ్రత్ సాద్ (రజి) బైఅత్ చేయలేదు. అయినా కూడ వారిని సలహాలలో చేర్చుకునేవారు కదా! అని చెప్పాలని చూస్తున్నాడు. మరల హుజూర్ (రజి) ఇట్లనిరి. ఒక కవి ఇట్లనిరి.

تَا مَرْد سُخَن نَگُفْتَه بَاشَد      عَیْب وہُنَرَش نَہُفْتَه بَاشَد

అనగా మానవుని నేర్పు, లోపాలు అతడు మాట్లాడునంత వరకు దాగి ఉంటాయి. కాని మానవుడు మాట్లాడడం ప్రారంభించినచో అతని లోపాలు బహిర్గతమవుతాయి. కావున మౌనంగా ఉండడం వలనే లోపాలు దాగి ఉంటాయి. కొన్ని సార్లు మూర్ఖుల వలే మాట్లాడడం వలన వారి తెలివి తక్కువ తనం బహిర్గతమవుతుంది. వారు (రజి) ఇట్లనిరి. పై విధముగా అర్థం వచ్చునట్లు మాట్లాడిన వ్యక్తి అనగా హజ్రత్ సాద్ (రజి) సలహాల తీసుకొనుటకు అనుమతించబడేవారని, లేదా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) జుమా ప్రసంగంపై చర్చించిన వ్యక్తి అలా మాట్లాడంలో గల ఆంతర్యమేమనగా అతడు ఖిలాఫత్ బైఅత్ చేయుటను చులకనగా భావించాడు లేదా తన తెలివి తేటలను ప్రదర్శించాలని చూశాడు. కాని ఈ రెండు తప్పుడు పద్దతులు. తెలివి తేటలను ప్రదర్శించడం వలన ఎలాంటి ప్రయోజనాలు కలుగవు. ఎందుకనగా అతడు మాట్లాడిన మాటలను ఇతరులు విన్నచో వారు నవ్వుకుంటారు తప్ప మరేమి ప్రయోజనంను పొందలేరు. అనుచరుల జీవిత చరిత్రను గూర్చి ఇస్లామీయ చరిత్రలో మూడు గ్రంథాలు చాలా ప్రాచుర్యంలో గలవు. అనుచరులను గూర్చి గల ఇతర రచచనలన్నియు ఈ గ్రంథాలను ఆధారము చేసుకొనియే రచించడం జరిగింది. ఆ గ్రంథాలు ఈ విధముగా గలవు. తహజీబుల్ తహజీబ్, అల్ అసాబ, ఉసదుల్ ఘాబా. ఈ మూడు గ్రంథాలలో సాద్ (రజి) ఇతర అనుచరుల నుండి దూరంగా ఉండుటకు సిరియా వెళ్ళిపోయినట్లు, అక్కడే మృతి చెందినట్లు పేర్కొనడం జరిగింది. మరి కొన్ని నింఘటవుకు చెందిన పుస్తకాలు కూడ ఖతల అనే పదానికి అర్థాలు వ్రాస్తూ ఈ వాక్యాన్ని క్రోడికరించాయి. మరల వారు (రజి) ఇట్లనిరి. వాస్తవమేమనగా అనుచరులలో 60 నుండి 70 మంది వరకు సఅద్ పేరు గలవారు గలరు. వారిలో నుండి ఒక అనుచరుడు సఅద్ బిన్ అబి వఖాస్ (రజి). వీరు స్వర్గస్తులని శుభవార్త పొందిన పది మందిలో ఒకరిగా యుండిరి. హజ్రత్ ఉమర్ (రజి) కాలంలో వీరు ప్రత్యేక సైన్యాధిపతిగా బాధ్యతలు నిర్వహించేవారు. అన్ని సమావేశాలలో వీరు పాల్గొనేవారు. కావున హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) జుమా ప్రసంగంపై చర్చించినటు వ్యక్తి తన అజ్ఞానం వలన సాద్ పేరు విన్నప్పుడు వీరు ఒక సఅద్, వారొక సఅద్అని అర్థం చేసుకోలేకపోయాడు. పైగా వెంటనే నా ఖుత్బా గురించి స్పందించెను. నేను ముహాజిర్లలో ఒకరైన సాఅద్ బిన్ అబివాఖాస్ (రజి)ను గూర్చి జుమా ప్రసంగంలో ప్రస్తావించలేదు. నేను ప్రస్తావించినటు వంటి సఅద్ అన్సార్‌కు చెందిన వారు. వీరు ఇరువురు కాకుండా అనేక మంది సాద్‌లు గలరు. సుమారు 60 నుండి 70 వరకు ఉండవచ్చును. నేను ప్రస్తావించినటు వంటి అనుచరుని పేరు సఅద్ బిన్ ఉబాదహ్ (రజి). అరబ్ ప్రజలకు తక్కువపేర్లు ఉండేవి. ఒకే గ్రామములో ఒకే పేరుగల వ్యక్తులు చాలా మంది ఉండేవారు. ఎవరి గురించి అయినా చర్చించ వలసి వచ్చినచో వారి తండ్రిపేరును కూడ కలుపుతూ వారిని పిలిచేవారు. అనగా కేవలం సఅద్ లేదా సయీద్ అని మాత్రమే పిలిచేవారు కాదు. సఅద్ బిన్ ఉబాదహ్(రజి) లేదా సఅద్ బిన్ అబి వఖాస్ (రజి) అని పిలిచేవారు. తండ్రి పేర్లు కలిసినప్పుడు వారి ప్రాంతం పేరును కలిపి పిలిచేవారు. లేదా వారి తెగపేరును కలిపి పిలిచేవారు. ఈ క్రమంలోనే ఒక సఅద్ అను అనుచరుడిని గూర్చి హదీస్‌లలో చాలా ప్రస్తావన గలదు. ఎందుకనగా వారి పేరు ఇతర అనుచరుల పేరుతో పోలి ఉండెను. వారిని గూర్చి చరిత్ర కారులు ఈ విధముగా వ్రాసేవారు. ఉదా॥ మేము ఔస్ తెగకు చెందిన సఅద్‌ను గూర్చి వ్రాస్తున్నాము, లేదా ఖజ్‌రజ్ తెగకు చెందిన సఅద్‌ను గూర్చి వ్రాస్తున్నాము అని పేర్కొనేవారు. కావున ఇలా ఆరోపణలు చేయు వ్యక్తులు లేదా చర్చలు జరునట్టి వ్యక్తులు ఇలాంటి పేర్ల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని అర్థం చేసుకోలేదని తెలుస్తుంది. వారు కేవలం చర్చించాలనే ఉద్దేశంతోనే చర్చించారు. కాని ఇలాంటి పనులు మానవుని విజ్ఞతను తెలియజేయకుండా వారి మూర్ఖత్వమును బహిర్గతము చేయును.

ఇంకా వారిట్లనిరి. ఖిలాఫత్ నుండి దూరముండడం అనేది ఒక వ్యక్తి గౌరమును పెంచదు. మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా తెల్పిరి. ''ఈ మస్జిద్‌లోనే'' బహుశా వారు (రజి) మస్జిద్ అక్సాలో జుమా ప్రసంగంచేస్తుండవచ్చును. “ హజ్రత్ ఖలీఫా అవ్వల్ రజి ఇట్లనే వారు. ఖలీఫాకు మొదటి శత్రువు ఎవరో మీకు తెలుసా? అనంతరం వారు స్వయముగా ఇట్లు తెలిపిరి. ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (రజి) ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదవండి. అతనికి ఇబ్లీస్ శత్రువుగా వుండెనని మీకు తెలిసిపోవును. అనగా అల్లాహ్ తాలా ఆదమ్ (అ)ను ఖలీఫాగా ప్రకటించినప్పుడు వారికి మొదటి శత్రువుగా ఇబ్లీస్ మారెను. ఆ తరువాత వారిట్లనిరి. అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (రజి) ఇట్లనిరి. నేను కూడ ఖలీఫానే. నా శత్రువు కూడ ఇబ్లీస్ అనబడును.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. ఖలీఫా ప్రవక్త కాదనుటలో అనుమా నము లేదు. అతడు ప్రవక్త కాకవపోవడం అనివార్యమేమి కాదు. హజ్రత్ ఆదమ్ ప్రవక్తతో పాటు ఖలీఫాగా కూడ యుండిరి. హజ్రత్ దావూద్ అలైహిస్సలాం ప్రవక్తతో పాటు ఖలీఫాగా కూడ యుండిరి. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ

ఛాయ ప్రవక్తతో పాటు ఖలీఫాగా కూడ యుండిరి.అలా ప్రతి ప్రవక్తలందరు కూడ ప్రవక్తృత్వంతో పాటు దేవుడు నిర్దేశించిన ఖలీఫాగా కూడ యుండెదరు. ప్రతి మానవుడు ఒక రకంగా ఖలీఫా ఉన్నట్లే ప్రవక్తలు కూడ ఖలీఫాలుగా వుందురు. కాని ఇచట ప్రవక్తలు కాని ఖలీఫాలను గూర్చి చర్చించడం జరుగుతుంది. విధేయత పరంగా వారిలో ప్రవక్తలలో ఎలాంటి తేడా వుండదు. ప్రవక్తల పట్ల గల విధేయత మాదిరి గానే ఖలీఫాల పట్ల విధేయత చూపవలసి వుండును. కాని వీరిద్దరి విధేయతలో కొంత ప్రాథమిక వ్యత్యాసముండును. దివ్యవాణి, పవిత్రతకు కేంద్రమైనందుకు ప్రవక్త పట్ల తప్పక విధేయత చూపవలసి యుండును. కాని ఖలీఫాల పట్ల విధేయతను వారు దివ్యవాణి, పవిత్రతకు కేంద్రమైనందుకు కాకుండా దివ్యవాణి, మరియు వ్యవస్థ అంతటికి కేంద్రమై నందుకు ఖలీఫా పట్ల విధేయత చేపవలసి యుండును. అనగా ప్రవక్తపై అవతరించిన దివ్యవాణిని ఖలీఫా అమలు పరచును. ప్రవక్త ప్రారంభించిన వ్యవస్థను ఖలీఫా ముందుకు నడిపించును. అందుకే విద్యావంతులు, తెలిసినవారు ప్రవక్తలకు ఇస్మతె కుబ్రా (పెద్ద గౌరవము), ఖలీఫాలకు ఇస్మతె సుఘ్రా (చిన్న గౌరవము) లభిస్తుందని అంటారు. ఈ మస్జిద్‌లోనే ( హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) జుమా ప్రసంగం చేయుచోట) ఈ పీఠంపైనూ జుమా రోజు నేను హజ్రత్ ఖలీఫా అవ్వల్ రజి తెలుపుచుండగా ఇలా విన్నాను. వారిట్లనిరి. మీరు నా వ్యక్తిత్వ లోపమును చూపించి అల్లాహ్ తఆలా మీపై విధించిన విధేయతను మీరు విడిచి పెట్టలేరు. అనగా నేను నా వ్యక్తిగతమైన పనిచేసుకుంటున్నప్పుడు అందులో ఏదేని లోపము ఏర్పడినప్పుడు దానిని చూపించి మీరు నా విధేయత నుండి బయటికి వెళ్ళలేరు. అల్లాహ్ తాలా మీపై విధించిన బాధ్యత నుండి మీరు ఎన్నడు దూరంగా వెళ్ళకూడదు. అల్లాహ్ తాలా మీకు విధేయతతో కూడిన బాధ్యతను అప్పగించెను. ఆ బాధ్యతను మీరు నిర్లక్ష్యం చేయలేరు. ఎందుకనగా నాద్వారా తలపెట్టినట్టి కార్యము వేరు. అది వ్యవస్థ కేంద్రీకరణ. కావున నా విధేయత మీపై అనివార్యమగును. కావున ప్రవక్తల విషయంలో దైవ సాంప్రదాయమేమనగా, ఏకేశ్వరత్వం మరియు ప్రవక్తృత్వంలో స్పష్టమైన పొరపాట్లు బహిర్గతం కానంత వరకు అల్లాహ్ తాలా ప్రవక్తల మానవ తప్పిదాలలో తలదూర్చదు. ఎందుకనగా వాటి వలన వారి సమాజానికి కూడ శిక్షణనివ్వాలని ప్రయత్నించును. ఉ దా॥ సజ్దా సహూ, మరిచిపోయినప్పుడు మాత్రమే ఇది చేయబడుతుంది. కాని దీని వలన సమాజానికి పొరపాట్లు జరిగినప్పుడు దానిని చక్కదిద్దు పద్దతినికూడ ఆచరణాత్మకముగా చేసి చూపబడుతుంది. ఇలాంటి పొరపాట్లు ప్రవక్తలు కూడ చేస్తారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారితో కూడ ఇలాంటి తప్పిదాలు జరిగాయి. ఫలితముగా సజ్దా జహూ కూడ హుజూర్ (స) చేయించారు. మరల ఇట్లనిరి. ప్రవక్తల పనులన్ని అల్లాహ్ తఆలా రక్షణలో వుండును. అలాగే జమాఅత్ వ్యవస్థకు సంబంధించిన ఖలీఫా పనులన్నిటికి అల్లాహ్ తఆలా రక్షణగా వుండును. కావున ఖలీఫాల విషయంలో దేవుని సాంప్రదాయమేమనగా, ప్రవక్తలను గూర్చి తెలుపడం జరిగింది. వారు తలపెట్టునట్టి కార్యక్రమాలన్నింటికి అల్లాహ్‌యే రక్షణగా యుండును. కావున ఖలీఫాల విషయంలో దేవుని సాంప్రదాయమేమనగా, వ్యవస్థీకరణ అభివృద్ధి కొరకు వారు తలపెట్టునట్టి ప్రతి పనికి అల్లాహ్ తాలా బాధ్యత వహించును. కావున వారు జమాఅత్‌లో పీడనము కలిగించు లేదా ఇస్లాం విజయమును ఓటమిలో మార్చునటువంటి ఏ తప్పిదమును ఎన్నడు చేయరు, ఒకవేళ ఏదేని తప్పిదము జరిగినచో అట్టి తప్పిదమును వెంటనే సరిచేయుదురు. ఎందుకనగా వారి పనులను చక్కదిద్దుటకు అల్లాహ్ తఆలా స్వయముగా బాధ్యుడగును. అనగా వ్యవస్థకు సంబంధించిన ఖలీఫాల పనుల గురించి ఖలీఫాలు కాదు అల్లాహ్ బాధ్యుడగును. ఖలీఫాలు వ్యవస్థీకరణ పటిష్టతకొరకు తలపెట్టునట్టి కార్యక్రమములు అనగా జమాఅత్ అభివృద్ధికి, ఇస్లాం వ్యాప్తికొరకు ఖలీఫాలు తలపెట్టునట్టి కార్యనిర్వాహణ పనులు అల్లాహ్ కనుసన్నులలో కొనసాగును. ఒకవేళ వారు ఏదేని పొరపాటు చేసినచో దానిని సవరించు బాధ్యతను అల్లాహ్ తాలా స్వయముగా తీసుకున్నాడు. కావున ఒక విధముగా చూసినచో వ్యవస్థీకరణ విషయంలో ఖలీఫాలు తీసుకొను నిర్ణయాలకు బాధ్యత ఖలీఫాలు గాకుండా అల్లాహ్‌యేనని తెలుస్తుంది. అందుకే ఖలీఫాలను అల్లాహ్ తఆలా స్వయముగా నిలుపుతాడని అంటారు. అలా అని ఖలీఫాలతో తప్పిదాలు జరుగవని అర్థం కాదు. వారి వాక్కుల ద్వారా, వారి ఆచరణల ద్వారా అల్లాహ్ తాలాయే స్వయముగా ఆయా తప్పిదాలను చక్కదిద్దునని అర్థం. ఒకవేళ వారి వాక్కుల ద్వారా లేదా వారి ఆచరణల ద్వారా కూడ తప్పిదాన్ని సరిచేయకున్నను అల్లాహ్ తాలా తద్వారా వెలువడు దుష్పరిణామాలను వెలువడకుండా చేయును. అనగా వాటి ఫలితాలు చెడుగా వెలువడవు.

మరల ఇట్లనిరి. అల్లాహ్ విజ్ఞతననుసరించి ఒకవేళ ఖలీఫాలు ఫలితరీత్యా ముస్లిములకు నష్టము కలిగించే ఏదేని పని చేసినచో, దాని వలన జమాఅత్ అభివృద్ధి వైపుకు గాకుండా క్షీణదశవైపునకు పయణించుచునట్లు బహిర్గతమవుచున్నచో అల్లాహ్ తఆలా అతి రహస్య కారణములతో ఆ తప్పిదపు ఫలితములను మార్చి వేయును. తద్వారా జమాఅత్ క్షీణించే బదులు అభివృద్ధి చెందును. ఆపై ఖలీఫా హృదయంలో ఏర్పడినటువంటి తప్పిదపు ఆంతర్యముకూడ పూర్తిగావించబడును. అనగా వారు మరిచిపోయినటు వంటి విషయం లేదా వారి దృష్టికి రానటువంటి అంశం కూడ పూర్తిగావించబడును. కాని ప్రవక్తలకు ఈ రెండు విషయములు లభించును. అనగా ఇస్మతె కుబ్రా, ఇస్మతె సుఘ్రా. వారు దైవవాణి పవిత్రలతో పాటు వ్యవస్థను అమలు చేయుటకు కూడ కేంద్ర బింధువుగా నిలిచెదరు. అంతమాత్రమున కర్మల పవిత్రతకు కేంద్రముగా వుండకపోవడం ప్రతి ఖలీఫాకు అనివార్యము కాదు. కర్మల పవిత్రతకు చెందిన విషయములలో వారు ఇతర కొందరు దైవ మిత్రుల కంటే తక్కువ స్థాయిలో వుండే అవకాశ ముండును. కావున కర్మల పవిత్రతకు కేంద్రముగా, జమాఅత్ వ్యవస్థకు కేంద్రము గా వుండే ఖలీఫాలు ఉన్నట్లే పవిత్రత, దైవమిత్రులుగా ఇతరుల కంటే తక్కువ స్థాయిని కలిగి వుండే ఖలీఫాలు కూడ ఉండవచ్చును. కాని నిర్వాహన వ్యవస్థలో, ఆచరణాత్మక వ్యవస్థ ప్రతిభలో ఇతరుల కంటే అధిక సామర్థులుగా వుండ వచ్చును. కావున అన్ని స్థితులలో అందరు వారి పట్ల తప్పకుండా విధేయత వహించవలెను. ఎందుకనగా వ్యవస్థ ఒక రకంగా జమాఅత్ రాజకీయమునకు సంబంధించి వుండును.

జమాఅత్ రాజకీయము అనగానే జమాఅత్‌నకు రాజకీయముతో సంబంధేమేమున్నదని ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడిరి కావచ్చును. సాధారణముగా "రాజకీయము" అనే పదానికి మన భాషలో, మన భాషలోనే కాకుండా అన్నిచోట్ల ప్రతికూల అర్థమును తీసుకుంటారు. వాస్తవానికి ఈ పదం ప్రతికూలంగానే అధికముగా ఉపయోగించబడుతుంది. కొంత మంది రాజకీయ నాయకులు ఈ పదానికి మచ్చతెచ్చారు. అనగా తొలిగించడం, చేర్చుకోవడం, నష్టాన్ని కల్గించడం, సరైన విధానంలో పని చేయకపోవడం వంటి అర్థానిచ్చు విధముగా వ్యవహరించారు. కాని నిఘంటువులో మాత్రం ఈ పదానికి వ్యవస్థను నడిపించు పద్ధతి, దుష్కార్యములను నివారించుటకు వ్యవస్థను ఏర్పాటు చేయుట, వివేకము, తెలివితో పరిపాలన కొనసాగించుట, అంతర్జాతీయ వ్యవహారములను సరియైన పద్ధతిలో నడిపించు ప్రతిభ కలిగి ఉండుట అనే అర్థాలు గలవు. ఒక విధముగా చూసినచో అన్ని రకాల అనుకూల విధానాలన్నింటిని రాజకీయమందురు. కాని నేను ముందుగా తెల్పినట్లుగా దురదృష్టవశాత్తు మనం ఆ పదానికి ఉన్న అనుకూల అర్థాలను తీసుకోకుండా మన రాజకీయ నాయకులు చేస్తున్నటు వంటి పనులను చూచి ప్రతికూల అర్థాలను తీసుకోవడం ప్రారంభించాము. కాని ఇక్కడ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఉపయోగించిన "రాజకీయము" అనే పదాన్ని నేను ముందుగా తెల్పినట్లుగా అనుకూల భావములోనే ఉపయోగించారు. దీని అర్థమేమనగా ఒక వ్యవస్థను కొనసాగించుటకు వివేకం, విజ్ఞత, సామర్థ్యములు, తెలివి తేటలు తప్పక ఉండవలెను.

మరల ఇట్లనిరి. జమాఅత్ వ్యవస్థ రాజకీయ వ్యవస్థతో కొంత మేర పోలిక ఉండును కావున ఖలీఫాలు వ్యవస్థను నడుపుటకే అధిక

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్ 9949356387
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag*

ప్రాముఖ్యతనిచ్చెదరు. వ్యవస్థకే అధిక ప్రాధాన్యత నిచ్చెదరు. మరల వారు (రజి) ఇక్కడ ఈ విషయాన్ని విడమర్చి తెల్పుచున్నారు. ఇక్కడ ఆవశ్యకరమైనదేమనగా ఒక వైపు వారు వ్యవస్థను నడుపుటలో సామర్థ్యము కలిగి వున్నట్లే ధార్మిక పటిష్టత, దాని భావమును స్థిరపరచుటలో కూడ ప్రతిభ కలిగి వుందురు. జమాఅత్ వ్యవస్థను కొనసాగించడంతో పాటు, ధార్మిక స్థిరత్వం, ధార్మిక పటిష్టతకు పాటుపడడం కూడ ఖలీఫాలు దృష్టియందుచుకోవడం కూడ బాధ్యతయే. అందుకే అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో ఖిలాఫత్‌ను ప్రస్తావించిన చోట وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِينَهُمُ الَّذِي ارْتَضَىٰ لَهُمْ తెలిపెను. అనగా అల్లాహ్ వారి ధర్మమును వారి కొరకు స్థిరపరచును. దానికి ప్రపంచములో విజయము కలిగించును.

కావున ఖలీఫాలు ప్రవేశపెట్టు ధర్మము అల్లాహ్ తఆలా రక్షణలో వుండును. కాని ఇది ఇస్మతె సుఘ్రా అనబడును. వారిట్లనిరి. అదనపు విషయములలో వారితో తప్పు దొర్లవచ్చును. ఖలీఫాల మధ్య భిన్నాభిప్రాయాలు కూడ వుండవచ్చును. కాని అవి చాలా చిన్న చిన్న విషయములై వుండును. సాధారణ విషయాలై ఉండవచ్చును. సాధారణముగా కొన్ని కొన్ని విషయాలలో హజ్రత్ అబూబకర్ (రజి)కు మరియు హజ్రత్ ఉమర్ (రజి) ల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండేవి. ఒక విధముగా చెప్పదలచినచో నేటికి ముహమ్మదియ్య సమాజం ఒకే విధానంపై ఏకం కాలేకపోయింది. కాని ఇవన్నియు కేవలం చిన్న చిన్న విషయాలు మాత్రమే. కాని ప్రధాన సూత్రములలో వారికి ఎలాంటి భిన్నాభిప్రాయములుండవు. అందుకు భిన్నముగా వారందరిలో ఏకాభిప్రాయముండును. అనగా ఖలీఫాలు ప్రపంచానికి మార్గదర్శకం చూపువారు, మార్గదర్శకులు, జ్ఞానాన్ని అందించేవారు. కావున బైఅత్ చేయని వ్యక్తి, బైఅత్ చేసిన వ్యక్తికి సమానంగా వుండునని భావించు వ్యక్తి వాస్తవానికి బైఅత్‌ను, వ్యవస్థను అర్థము చేసుకోలేదని చెప్పవచ్చును.

సలహా గురించి గుర్తుంచు కోవలసి విషయమేమనగా ఒక విషయములో నిపుణుడైన వ్యక్తి ఇతర మతమునకు చెందినను అతనితో సలహా తీసుకో వచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఒక వాజ్యము విషయములో ఒక ఆంగ్ల న్యాయవాదితో సలహా తీసుకొనిరి. అంతమాత్రమున హుజూర్ (అ) ప్రవక్తృత్వ విషయములో అతనితో సలహా తీసుకొనిరని దీని భావము కాదు. అహ్‌జాబ్ యుద్ధము జరిగినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సల్మాన్ ఫార్సి (రజి)తో మీ దేశంలో యుద్ధ సమయంలో ఎలాంటి రక్షణ చర్యలు తీసుకుంటారు? అని సలహా తీసుకొనిరి. అందుకు వారు (రజి) మా దేశంలో యుద్ధ సమయంలో గోతులు త్రవ్వి పోరాడేవారమని సమాధానమిచ్చిరి. అప్పుడు హుజూర్ (స) చాలా మంచి సలహా అని కొనియాడిరి. ఈ క్రమంలోనే గోతులు త్రవడం జరిగింది. అందుకే ఆ యుద్ధానికి ఖందఖ్ యుద్ధమని పేరు రావడం జరిగింది. అంతమాత్రమున మనం హజ్రత్ సల్మాన్ ఫార్సి (రజి) యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్న ఎక్కువ నైపుణ్యం గలవారని భావించలేము. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు గల యుద్ధనైపుణ్య స్థాయికి వారు ఎన్నడు చేరుకున్నారు. లేదా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసినటు వంటి ఘనకార్యములను హజ్రత్ సల్మాన్ ఫార్సి (రజి) ఎక్కడ చేసి చూపినాడు. ఖలీఫాల సమయంలో కూడ వారిని అనగా హజ్రత్ సల్మాన్ ఫార్సి (రజి)ను ప్రత్యేక సైన్యాధ్యక్షడిగా ఎన్నడు నియమించలేదు. వాస్తవానికి వారు చాలా సంవత్సరాల వయస్సును పొందారు. కావున అనుభవం గల ఒక అన్యమతస్తుడి నుండి కూడ సలహాలు తీసుకోవచ్చును. మరల వారు (రజి) తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇలా తెల్పిరి. నేను అనారోగ్యానికి గురైనప్పుడు కొందరు ఆంగ్ల వైద్యులతో సలహా తీసుకుంటాను. అంతమాత్రమున ఖిలాఫత్ విషయములలో నేను వారితో సలహా తీసుకున్నానని గాని లేదా తీసుకుంటున్నానని గాని దీని భావము కాదు. లేదా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులను ఏ స్థాయిలో భావించానో అదే స్థాయిలో నేను వీరిని భావిస్తున్నాని దీని అర్థము కాదు. అనుచరుల నుండి కూడ సలహాలు తీసుకుంటాము. అంతమాత్రమును అనుచరులతో సలహాలు తీసుకోవడం, అన్యమతస్తులతో సలహాలు తీసుకోవడం ఒకేటనని భావము కాదు. అనుచరుల(రజి) స్థాయి నిశ్చయముగా గొప్పదే. మరల వారిట్లనిరి. అనగా నేను కేవలం వైద్యంలో సలహాలు తీసుకున్నానని మాత్రమే దీని అర్థం. ఒక ప్రత్యేక రంగంలో, ఒక ప్రత్యేక శాఖ వారి నుండి ఒక ప్రత్యేకమైన విషయంలో సలహా తీసుకున్నాను. కావున ఏదేని ప్రాపంచిక విషయములో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ (రజి) నిపుణులైనందున వారితో సలహా తీసుకోబడినచో అంతమాత్రమున వారిని సలహాలలో చేర్చుకునేవారని దీని అర్థము కాదు. వారి నుండి సలహాలు తీసుకునేవారని ఎక్కడ నిరూపించడలేదు. వారిని సలహాలలో చేర్చుకునే వారని ఏ ఒక్క సరియైన కథనం కూడ లేదు. వాస్తవానికి వారు మదీనాను వీడి సీరియా వెళ్ళిపోయిరనే కథనాలే మనకు అధికముగా లభిస్తుంటాయి. ఇస్లామీయ కేంద్రము నుండి దూరమయ్యారనే భావన అనుచరులలో తప్పకుండా ఉండేది. అందుకే దేవదూతలు లేదా జిన్నాతులు వారిని హతమార్చెనని అనుచరులు అభిప్రాయపడేవారు. అనగా వారి మరణంను కూడ అనుచరులు మంచి మరణంగా గుర్తించలేకపోయిరి. ఎందుకనగా ప్రతి ఒక్కరిని దేవదూతలే హతమార్చుతారు. కాని వారి మరణంను గూర్చి అనుచరులు ప్రత్యేకముగా దేవదూతలు లేదా జిన్నాతులు హతమార్చినారని చెప్పుకోవడంను చూస్తుంటే వారు ఎలాంటి వివాదము నకు కారణము కాకూడదని అల్లాహ్ తఆలా స్వయముగా వారికి తమ ప్రత్యేక కర్మతో మృత్యువును ప్రసాదించెనని అర్థం. మొత్తానికి వారు కూడ బద్రి అనుచరులలో ఒకరు. కాని ఎలాంటి దాంబికత్వము, వ్యతిరేకత, మరేదైన కళంకం వారికి అంటి వారి స్థాయి మరింత దిగజారకూడని ఆ విధముగా చేసెను. కాని ఏది ఏమైనప్పటికి వారు దూరమై పోయిరి.

పై విధముగా తెల్పిన తరువాత మరల వారు (రజి) ఇట్లనిరి. వారికి ప్రారంభములో ఉన్నటువంటి స్థాయి, ఘనత తరువాత కాలంలో వారికి దక్కలేదని ఈ కథనాలన్నింటి ద్వారా తెలియుచున్నది. పైగా అనుచరులు కూడ వారితో సంతృప్తిగా లేకుండిరని ఈ కథనములు తెలుపుచున్నవి. లేనిచో దేవదూతలు లేదా జిన్నాతులు వారిని హతమార్చెనని అంతేగాకుండా నేను నా నోటితో ఉచ్చరించిన పదాలను కూడ వారు ఎందుకు ఉపయోగించారు.

కనుక ఖిలాఫత్ బైఅత్ చేయకున్నను మానవుడు ఇస్లామీ వ్యవస్థలో తమ స్థాయిని నిలబెట్టుకొవచ్చునని భావించుట ఇస్లామీయ సంఘటనలు, బోధనకు వ్యతిరేకం. ఇటువంటి భావములు కలిగి వున్న వ్యక్తి బైఅత్ భావనను ఇసుమంతైనా అర్థము చేసుకున్నాడని నేను భావించను. (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 16, పుట 95-101, జుమా ప్రసంగం ఫిబ్రవరి 8, 1935).

హజ్రత్ ఉమర్ (రజి)ఖలీఫాగా ఎన్నికైన తర్వాత రెండున్నర సంవత్సరములలో సీరియా దేశము లోని హూరాన్ నగరంలో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ (రజి)మృతి చెందిరి. అల్లామా ఇబ్నే అజర్ ఉస్కాలాని ప్రకారం సిరియాలోని బస్రా నగరంలో వారు (రజి) మృతి చెందారు. సిరియాలో ముసల్మానులు విజయం సాధించిన మొట్టమొదటి నగరం ఇది. వారి మరణంను గూర్చి మదీనా వాసులకు ఎలాంటి సమాచారం అందలేదు. మరి ఏ విధమగా వారికి ఈ విషయం తెలిసింది?. ఒక కథనములో ఈ విధముగా గలదు. బిఎరి మన్నిబ్‌యా బిఎరి సకన్ అనే బావిలో మధ్యాహ్నం వేళ ఎండకు తాళలేక కొందరు యువకులు దూకినప్పుడు ఆ భావిలో ఎవరో ఒకరు ఈ పద్యపంక్తిని చదువుచుండగా వినడం ద్వారా మదీనా వారికి వారి(రజి) మరణంను గూర్చిన వార్త చేరింది.

అనగా మేము ఖజ్‌రజ్ తెగకు చెందిన నాయకుడైన సఅద్ బిన్ ఉబాదహ్‌ను హతమార్చినాము. మేము అతనిపై రెండు బాణాలు విసిరాము,

**ఇమామ్ వాఖ్యములు**

**"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

ఆ రెండు అతని గుండెలకు తగలకుండా తప్పించుకోలేదు. ఆ పంక్తులు విన్న పిల్లలు భయభ్రాంతులకు గురైనారు. ఆ రోజును గుర్తుపెట్టుకున్నారు. హజ్రత్ సఅద్ (రజి) మృతి చెందిన రోజే వారు ఈ విషయాన్ని తెలుసుకున్నారు. హజ్రత్ సఅద్ (రజి) కూర్చొని మూత్రము పోస్తుండగా వారిని హత్య చేయడం జరిగింది, ఆ సమయంలో వారు మృతి చెందారు. హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ కాలంలో మృతి చెందారు. వారి మరణపు సంవత్సరములో భిన్నాభిప్రాయములు గలవు. కొందరు హిజ్రి 14వ సంవత్సరమని, మరి కొందరు హిజ్రి 15వ సంవత్సరమని, మరి కొందరు హిజ్రి 16వ సంవత్సరమని పేర్కొన్నారు. హజ్రత్ సాద్ సమాధి దమిష్క్ సమీపములోని క్రింది భాగాన మనీహా అనే ఒక గ్రామములో వున్నది. ఇది తబ్ఖాతుల్ కుబ్రాకు చెందిన కథనము. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 463, సఅద్ బిన్ ఉబాదహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012) (అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ లి ఇబ్నే హజర్ ఉస్కాలాని, సంపుటి 3, పుట 56, సఅద్ బిన్ ఉబాదహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005) (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 2, పుట 164, సఅద్ బిన్ ఉబాదహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002).

ఇప్పుడు నేను ఇద్దరు మృతుల గురించి ప్రస్తావింతును. వారి జనాజ నమాజ్ కూడ చదివింతును. ఇన్ షాఅల్లాహ్.

మొదటి వారు గౌ॥ సయ్యద్ ముహమ్మద్ సర్వర్ షా గారు. వీరు సదర్ అన్జుమన్ అహ్మదియ్యలో సభ్యులుగా కూడ వుండిరి. 8 జనవరి తేదీన 85 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. اناللهوانااليهراجعون గత కొన్ని సంవత్సరాలుగా వీరు క్యాన్సర్ భారిన పడిపోయిరి. కాని వీరు చాలా ధైర్యముగా, సహనంతో, ఓర్పుతో ఆ జబ్బును ఎదురించినారు. చివరి క్షణాల వరకు వారు తమ బాధ్యతలను ఎంతో ఉత్తమముగా నిర్వర్తించుటకు ప్రయత్నించిరి. ఏ రోజుకూడ తన జబ్బును ఆటంకముగా భావించలేదు. వీరు ఒడిశా రాష్ట్రమునకు చెందిన సూంఢ్గ గ్రామములోని ఒక వినమ్ర పూర్వక అహ్మది వంశమునకు చెందిన వారు. వీరి ముత్తాత (తల్లి తరపున) హజ్రత్ సయ్యద్ అబ్దుర్రహీమ్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. వీరి తాత (తల్లి తరపున) మౌల్వీ అబ్దుల్ అలీమ్ గారు ప్రముఖ ధార్మిక విద్యావంతులు, కవులు. వీరు జన్మించిన సమయంలో వీరి తండ్రి గారు వీరికి పేరు పెట్టమని తమ మామగారిని అడుగగా వారు " నేను మన ఇంటికి సయ్యద్ సర్వర్ షా గారిని మన ఇంటికి వస్తున్నట్లుగా ఒక స్వప్నంను చూశాను. కావున వీరి పేరు కూడ సయ్యద్ సర్వర్ షా అని నామకరణం చేయుమని తెల్పిరి. అందుకోసమే వీరి పేరు సయ్యద సర్వర్ షా అని నామకరణం చేయడం జరిగింది. కటక్ జిల్లాలో వీరు ప్రాథమిక విద్యాభ్యాసం చేసిన తరువాత బి.ఏ ఉత్తీర్ణులైనారు. ఆ తరువాత ప్రైవేట్ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులుగా పని చేశారు. ఆ తరువాత ఒడిశా హైకోర్టులో అసిస్టెంట్‌గా కూడ విధులు నిర్వహించారు. ఆ తరువాత ఆడిట్ అధికారిగా కూడ విధులు నిర్వహించారు. ఉద్యోగ విరమణ తరువాత వారు 1995లో తమను తాము జీవిత సమర్పితులుగా జమాఅత్‌కు అంకితం చేసుకున్నారు. 1996లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాతాలా వారికి కొన్ని బాధ్యతలను అప్పగించి వారిని ఇంచార్జ్‌గా నియమించిరి. వారు ఉమ్రాచేయు భాగ్యమును కూడ పొందారు. కేంద్రీయ ఆడిటర్‌గా, అనేక విషయాలలో వన్ మెన్ కమిషన్‌గా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుతాలా వారిని నియమించిరి. చివరి వరకు వీరు అదే ఆడిట్ పదవిలోనే పని చేసిరి. కీ॥ శే॥ గారికి సుమారు 9 సంవత్సరాల వరకు ఖజా బోర్డుకు పర్యవేక్షకులుగా బాధ్యత చేపట్టు అదృష్టం లభించింది. మరణించు వరకు సదర్ అంజుమన్ అహ్మదియ్య సభ్యులుగానే కొనసాగారు. నిర్వాహణ సామర్థ్యం వీరికి అధికముగా యుండెను. నేను తెల్పినట్లుగా చాలా కాలం వరకు వీరు కేంద్రీయ ఆడిటర్‌గా సేవలందించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మల్లాహుతాలా గారు ఒక లేఖలో మీరు పూర్తి స్థాయిలో పని చేయండి. జజాకుముల్లాహ్ అహ్సనుల్ జజా. నిర్మొహమాటంగా వాస్తవాన్ని తెలుపునట్టి మీ స్వభావం చాలా బాగుంది. మాషా అల్లాహ్ చాలా సున్నితమైన, ముఖ్యమైన విషయాలపై మీ దృష్టి గలదు. మీరు అదే విధముగా మీ కార్యక్రమాలకు అనుగుణముగానే పని చేయండి. మిమ్ము ఎవరు అడ్డుకోలేరు. అల్లాహ్ తాలా మీకు ఆరోగ్యమును ప్రసాదించుగాకా! వయస్సును పెంచుగాకా! అని వ్రాసిరి. (ఆ సమయంలో వారి ఆరోగ్యం మరియు వయస్సుకోసం దుఆ కూడ చేశారు).

ఖాదియాన్‌కు చెందిన నాజిమ్ సాహెబ్ దారుల్ ఖజాగారు ఈ విధముగా వ్రాసారు. ఖజాలో సేవలందించు సేవకులతో చాలా ప్రేమగా వ్యవహరించేవారు. బోర్డులో కొనసాగుచున్నటువంటి వాజ్యాములను త్వరగా తీర్మాణించుటకు ప్రయత్నించేవారు. వీరు ఎంతో జాగ్రతగా వాజ్యమును పరిశీలించేవారు. న్యాయబద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం కోసం ఎక్కువగా ప్రయత్నించేవారు. మంచి సలహాదారులు. క్లిష్టమైన సమస్యలలో అల్లాహ్‌తో సహాయంను కోరే స్వభావం గలవారు.

నూర్ ఆసుపత్రి ఖాదియాన్‌లో సీనియర్ వైద్యులుగా విధులు నిర్వహిస్తున్న వారి అల్లుడు డా॥ తారీఖ్ గారు ఇలా వ్రాసారు. క్రమం తప్పకుండా తహజ్జుద్ నమాజ్ సలుపడమే కాకుండా ప్రతి రోజు మస్జిద్ ముబారక్‌లో సమయ ప్రకారం నమాజ్ సల్పేవారు. చేతులు కాళ్ళు వణుకుచున్న సమయంలో సరిగా నడవలేని స్థితిలో కూడ ఇతరుల సహాయంతో మస్జిద్‌కు వెళ్ళేవారు. జుమా నమాజ్ కొరకు సమయం కన్న ముందే మస్జిద్ చేరుకొని మొదటి క్రమంలో కూర్చునేవారు. మఘరిబ్ నుండి ఇషా వరకు మస్జిద్‌లోనే కూర్చొని నవాఫిల్ మరియు దుఆలు, యాచనలు చేసుకునేవారు.

నాజిర్ ఆలా ఖాదియాన్ గారు కూడ ఈ విధముగా వ్రాసారు. వారిలో చాలా విశిష్టతలు గలవు. అందరితో కలసి మెలసి ఉండేవారు. ఆతిథ్య ప్రియులు. చాలా శ్రమించే తత్వం గలవారు. పేదల పట్ల చాలా సానుభూతి చూపేవారు, తమ పై అధికారుల విషయంలో చాలా గౌరవంగా వ్యవహరించేవారు. ఖిలాఫత్‌తో చాలా గట్టి అనుబంధం గలదు. ఇతరులను కూడ ఖిలాఫత్‌తో గట్టి అనుబంధాన్ని ఏర్పర్చుకోవాలని సూచించేవారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. వీరి కుమారులు, కుమార్తెలు అందరు ఒకరిని మరొకరు జమాఅత్‌కు సేవలందిస్తున్నారు. వీరి చిన్న కుమారుడు సయ్యద్ మహమూద్ అహ్మద్ గారు నూర్ ఆసుపత్రిలో ఫార్మాసిస్ట్‌గా సేవలందిస్తున్నారు. వీరి ఇరువురు అల్లుల్లు గౌ॥ సయ్యద్ తన్వీర్ అహ్మద్ గారు, గౌ॥ డాక్టర్ తారీఖ్ అహ్మద్ గారు ఇరువురు జీవిత సమర్పితులు. ఖాదియాన్‌లో సేవలందించు భాగ్యమును పొందు చున్నారు. అదే విధముగా వారి చిన్న అల్లుడు సయ్యద్ హాసన్ ఖాన్ గారు పదవి విరమణ తరువాత స్వచ్ఛందముగా జమాఅత్‌కు సేవలందిస్తున్నారు.

కీ॥ శే॥ సాహెబ్జాదా హజ్రత్ మిర్జా వసీం అహ్మద్ గారు నాజిర్ ఆలాగా ఉన్నంత కాలం ఎంతో గౌరవంగా వారిని ఆడిట్ నిర్వహించేవారు. అందుకు సంబంధించిన ప్రశ్నలను కూడ అడిగితెలుసుకునేవారు. ఖాదియాన్ మొత్తంలో మియాం సాహెబ్ వంటి ప్రేమాభిమానాలను పంచు వారు మరొకరు లేరు అని కూడ తెలిపేవారు. దారుల్ మసీహ్‌లో ఉండేవారు, మియాం సాహెబ్ గారు కూడ వారి పట్ల చాలా శ్రద్ధను కనబర్చేవారు. కొన్ని సందర్భాలలో షా గారు మియాం సాహెబ్ గారి ప్రేమానుభూతులను గుర్తుచేసుకొని ఏడ్చేవారు. ఖాదియన్ దర్వేషులను చాలా గౌరవించేవారు. స్వయముగా వారు కూడ చాలా సాధారణ జీవితాన్ని జీవించారు. జామియా విద్యార్థుల పట్ల చాలా ప్రేమాపూర్వక భావంతో వ్యవహరించేవారు. పండితులను చాలా గౌరవించేవారు. అల్లాహ్ వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి సంతానము కూడ వారి అడుగుజాడలలో నడుచుగాక!. (ఆమీన్).





రెండవ జనాజ నమాజ్ గౌ॥ షౌకత్ గౌహర్ గారిది. వీరు డా॥ లతీఫ్ అహ్మద్ ఖురైషీ ఆఫ్ రబ్వా గారి సతీమణి. కీ॥ శే॥ మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారి కుమార్తె. 5 జనవరి తేదీన రబ్వాలో 77 సం॥ల వయసులో మృతి చెందిరి. اناللهوانااليه راجعون. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన వీరు కూడ వసియ్యత్ చేశారు. వీరు ఆగ్రాలో జన్మించారు. ఆ కాలంలో వీరి తండ్రి గారైన మౌలాన అబ్దుల్ మాలిక్ ఖాన్ గారు ఆగ్రాలో ముబల్లిఘ్‌గా నియమితులైనారు. ఆ తరువాత తమ తల్లిదండ్రులతో కలసి హైదరాబాద్ దక్కన్‌లో నివాసముండిరి. పాకిస్తాన్ ఏర్పడిన తరువాత కరాచికి నివాసాన్ని మార్చారు. వీరు ప్రాథమిక విద్యను కరాచిలో పూర్తి చేశారు. విద్యలో చాలా చురుకుగా ఉండేవారు. ఎల్లప్పుడు మంచి పొజిషన్‌ను సాధించేవారు. బాల్యం నుండే వారికి జమాఅత్ సేవ పట్ల చాలా మక్కువ ఉండేది. వీరు నాసిరాతుల్ అహ్మదియ్యకు సెక్రటరిగా ఎన్నుకోబడినప్పుడు కరాచి నాసిరాతుల్ అహ్మదియ్య మొదటి స్థానమును కైవసం చేసుకొంది. ఆ తరువాత వీరి వివాహం 1961లో డాక్టర్ లతీఫ్ గారితో జరినప్పుడు వారు మెడికల్ కాలేజీలో విద్యనభ్యసించ సాగిరి. ఆ తరువాత వారు ఇంగ్లాండ్‌కు వచ్చినప్పుడు వీరు అప్పగింతులు పూర్తిచేసుకొని వీరు కూడ ఇంగ్లాండ్‌కు చేరుకొనిరి. ఇక్కడ వారి విద్యాభ్యాసం పూర్తి అయినా తరువాత డాక్టర్ గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలీస్ రహ్మహుల్లాకు లేఖ వ్రాయగా, హుజూర్ వారిని పాకిస్తాన్ పిలిపించి ఫజలే ఉమర్ ఆసుపత్రిలో నియామకం జరిపిరి. అప్పుడు వీరు కూడ తన భర్తతో రబ్వా చేరుకొని అక్కడ ఎంతో ఉత్సాహంగా జమాఅత్‌కు సేవలందించారు. వీరు అక్కడ లజ్నా శాఖలో చాలా వరకు సేవలందించారు. వీరి కాలంలో రబ్వాలో ఉండే ప్రతి ఒక్కరు పురుషులు, స్త్రీలు, పిల్లలు కూడ వారి సేవల పట్ల అవగాహనను కల్గి యున్నారు.

మా తల్లి గారు సాహెబ్జాది నాసిరా భేగం గారు రబ్వా సదర్ లజ్నాగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో వీరిని లజ్నా కార్యవర్గ సభ్యురాల్లలో జనరల్ సెక్రటరిగా నియమించిరి. అలా సుమారు 15 సంవత్సరాల వరకు వారు బాధ్యతలను చేపట్టిరి. మా తల్లిగారి నుండే వీరు ట్రేనింగ్ నేర్చుకున్నారు. ఆ తరువాత వారు ఎంతో నిర్వాహణ నైపుణ్యంతో సేవలందించారు. ఆ తరువాత కేంద్రీయ కార్యనిర్వాహక సభ్యురాల్లలో కూడ జనరల్ సెక్రటరిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తరువాత నేను వీరిని కేంద్రీయ జనరల్ సెక్రటరి పాకిస్తాన్‌గా నియమించాను. ఆరు సంవత్సరాల వరకు వీరు అక్కడ ఎంతో నేర్పుతో పని చేశారు. వారి ఆరోగ్యం సహకరించ నందున తప్పని పరిస్థితులలో సేవాకార్యక్రమాల నుండి దూరం ఉండడం ప్రారంభించారు. కాని సమయం లభించినప్పుడు పాల్గొనేవారు. ఏదో ఒక విధముగా సేవలందించేవారు. 50 సంవత్సరాల వరకు వారు వివిధ శాఖల ద్వారా జమాఅత్‌కు సేవలందించారు. వీరితో కలసి సేవలందించిన ప్రతి ఒక్కరు పిల్లలైనను, పెద్దలైనను అందరు వీరిని పొగిడేవారు. పొరుగువారితో మర్యాదగా వ్యవహరించడం, పేదల, నిరాధారుల అవసరాలను తీర్చడం, ఆతిథ్యం, ప్రత్యేకించి చందాలను క్రమం తప్పకుండా చెల్లించడం, ప్రత్యేక శ్రద్ధ కల్గి ఉండడం, సాధ్యమైనంత వరకు ప్రారంభములోనే చందాను చెల్లించడం వంటివి వీరి విశిష్టతలు. వక్ఫేజదీద్ ప్రకటన చేసిన మరుసటి రోజే వీరు తమ మరణంనకు ముందే క్రొత్త సంవత్సరపు చందాను చెల్లించారు. 5వ తేదిన వీరు మృతి చెందారు. ముందే ప్రకటన జరిగింది కావున వెంటనే చెల్లించారు.

డాక్టర్ ఖురైషీ గారు ఇలా వ్రాసారు. కీ॥శే॥ వారు 50 సంవత్సరాల వైవాహిక జీవితంలో ఒక ఉత్తమ భార్యగా, ఒక ఉత్తమ తల్లిగా, ఒక ఉత్తమ సోదరిగా, ఒక ఉత్తమ కుమార్తెగా తమ బాధ్యతలను నిర్వహించారు. ఒక విషయాన్ని వ్రాయు వారు మరిచిపోయారు లేదా డాక్టర్ గారే వ్రాయలేక పోవచ్చును. ఒక ఉత్తమ కోడలుగా కూడ బాధ్యతలు చేపట్టారు. బహుశా పొరపాటున ఈ విషయం తప్పిపోవచ్చును. వీరి అత్తమామలు వీరితోనే ఉండేవారు. ఇప్పటికి కూడ ప్రాణాలతోనే ఉన్నారు. తోడుగా ఉండేవారు. వీరు వారికి సేవలు చేసేవారు. అనారోగ్య కాలంలో కూడ వీరు సేవలు అందించారు, ఒక విధముగా వారితో తల్లిలా వ్యవహరించారు. మొత్తానికి వారు ఒక ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన తరువాత ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోయారు. చాలా కాలం నుండి అనారోగ్యముగా ఉన్నప్పటికి ఇంటి పనులను స్వయముగా తానే చూసుకునేవారు, పూర్తి చేసేవారు. అనారోగ్య సమయంలో ఏనాడు కూడ ఎలాంటి అసహనాన్ని ప్రదర్శించలేదు. ఎంతో సహనంతో అనారోగ్యాన్ని భరించారు. వారి జ్ఞాపకార్థం వారి భర్త డాక్టర్ లతీఫ్ గారితో పాటు వారి ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తేలు గలరు. ఇద్దరు కుమారులు ఒక కుమార్తే డాక్టర్లు కాగా, మరొక కుమారుడు ఇంజనీర్. అందరు చదువుకున్నవారే. వారు వారిని ఎంతో కష్టంగా చదువించారు, వారి ఒక కుమార్తే వారితో మీరు ఎన్నడు ఆభరణాలు వేసుకోలేదు, మంచి దుస్తువులు వేసుకోలేదు ఎందుకని అడుగగా నేను పొదుపు చేసిన ధనమును మీ పై చదువుల కోసం ఖర్చు చేసేవారమని, మీరు ఉన్నత చదువులు చదువుకోవడమే నా ఆభరణాలు, నా మంచి దుస్తువులు అని, జమాఅత్ కొరకు మీరు మంచి ప్రయోజకులు కావాలెనని, ప్రయోజకులుగా మారి మిమ్ములను మీరు నిలబెట్టుకోగలరని సమాధానమిచ్చిరి.

సత్యస్వప్నములను చూసేవారు, దివ్య స్వప్నములను, దివ్య దృశ్యాలను చూసేవారు. వారి పిల్లలు వ్రాసిన ఎన్నో స్వప్నాలు పూర్తి అయినాయి. ఒక కుమార్తేను కాలేజీలో చేర్పుచున్నప్పుడు ఫలానా కాలేజీలో ప్రవేశం లభించునని స్వప్నం చూసితిని కావున అక్కడే లభించునని తెల్పిరి. అదే విధముగా వారి అనేక స్వప్నాలు గలవు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా పుణ్యస్త్రీ. తమ సోదరిమణుల పట్ల కూడ చాలా శ్రద్ధను కనబర్చేవారు.

వారి కుమారుడు అబ్దుల్ మాలిక్ గారు ఈవిధముగా వ్రాసారు. నిస్వార్థముగా జమాఅత్‌కు సేవలందించే వారు, ఎన్నో సార్లు లజ్నా కార్యాలయము నుండి దారుల్ ఉలూమ్ వరకు మండుటెండలో కాలినడుకన వచ్చేవారు. ఏనాడు కూడ అసహనాన్ని చూపలేదు. పండగ సందర్భాలలో సమీప బంధులకు, దూర బంధువులకు అందరికి తీపి వంటకం చేసి పంపించేవారు. మనం ధర్మానికి కట్టుబడి యున్నచో అల్లాహ్ తాలా మనలను ఎన్నడు వృధా కానియ్యడు అని ఎల్లప్పుడు నేర్పేవారు.

వారి కుమార్తే ఒకరు ఇలా తెల్పిరి. నా వివాహం తరువాత పిల్లలు పుట్టి పెద్దవారై అమెరికాలో ఉంటున్న సమయంలో అమెరికా మరియు ఇతర దేశాలలో చెడు సాంస్కృతి ప్రభలుచున్నందున వారిని దాని నుండి కాపాడుకొనుటకు మీరు పిల్లలను ప్రేమించండి, వారితో స్నేహపూర్వకముగా ఉండండి అని సూచించేవారు. వారికి ఇంట్లో ఉండాలనే కుతూహలం కల్గునట్లుగా, బయటికి వెళ్ళకుండా ఇంట్లోనే ఎక్కువ సమయం ఉండు నట్లుగా ఇంటిని చక్కదిద్దుకోవాలని నేర్పేవారు.

వారి మరొక కుమార్తే ఇలా తెల్పిరి. మెడికల్ కాలేజీలో ఒకసారి అమ్మాయిలు నన్ను వ్యతిరేకించారు. అహ్మదీయురాలి అయినందున నన్ను బహిష్కరించారు. నేను మా అమ్మకు ఫోన్ చేసి, ఏడ్చాను. ఆ సమయంలో ఎంతో బాగా నాకు నచ్చజెప్పారు. ఇట్లనిరి. ఇందులో ఏడువ వలసిన విషయం ఏముంది?. ఇది ప్రవక్తల సాంప్రదాయం. దానిని అనుసరించు భాగ్యము నీకు లభించినది. ఒకవేళ అహ్మదియ్యత్ వలన నీకు ఏమైన నష్టం కల్గినచో అల్లాహ్ తాలా ఎన్నడు మిమ్ము వృధా చేయడు అను విషయంను వ్రాసిపెట్టుకో, పైగా పరీక్షలో విజయం సాధించెదవు అని తెల్పిరి. మరల ఇట్లనిరి. పరీక్షలో నేను ఒక్కదానినే ఉత్తీర్ణత సాధించాను. నన్ను వ్యతిరేకించిన అమ్మాయిలందరు ఫేలైనారు.

అల్లాహ్ తఆలా ఆమె స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి పిల్లలు కూడ వారి అడుగుజాడలలో నడుచుకొందురు గాక! పుణ్యులు, సత్యవంతులు గాక! ధార్మిక సేవకుల గుదురు గార. ఖిలాఫత్ పట్ల సదా సత్సంబంధము, విశ్వసనీయత కలిగి వుందురు గాక!

నేను ముందుగా తెల్పినట్లుగా నమాజ్‌ల తరువాత వీరి ఇరువురి పరోక్ష జనాజ నమాజ్‌లు చదువించెదను.

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

(2వ పేజి తరువాత) ఇప్పుడే ఈ అంశంను అనగా హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ గురించే ఈ భవిష్యవాణి గలదను విషయమును ప్రచురించకండి. వ్యతిరేకత ఎదురైనప్పుడు దానిని ప్రచురించగలరు. (వాగ్దాత కుమారుడు, పుట 27, ఖాలిద్ మాస పత్రిక, సయ్యిద్నా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) సంచిక, జూన్-జులై 2008, పుట 75-76)

మరొక మహానుభావులు గౌ॥ గులాం హుసేన్ నెంబర్దార్ వీధి సియాల్కోట్ నగరము గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని తానే ముస్లేహ్ మౌవూద్‌నని ప్రకటించుకున్న తరువాత ఇట్లు వ్రాసిరి. నా ప్రియమైన నాయకులు, మార్గదర్శకులు అయినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్!. జనవరి 30వ తేది నాటి అల్‌ఫజల్ పత్రికను చదివి నేను అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపుచున్నాను. నా దివ్య స్వప్నమును కూడ అల్లాహ్ తాలా పూర్తి చేసెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ జీవితంలోనే అల్ ఫజల్ కార్యాలయములో కీ॥శే॥ షాదీఖాన్ సియాల్కోట్ గారి సమక్షంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ తరువాత మీరు ఖలీఫా అవుతారు, సఫలీకృతులవుతారు, మీకు దివ్యవాణి అందుననిహుజూర్ గారికి శుభాకాంక్షలు ఇచ్చిన విషయము మీకు గుర్తుండే ఉండవచ్చును. ఈ దివ్యవాణి అందునని నేను హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్‌కు వినిపించగా హుజూర్ ఆనందముతో అట్టి విషయమును ధృవీకరించిరి. అందుకే వారికి విరుద్ధముగా తీవ్ర వ్యతిరేకత మొదలైనదని కూడ అనిరి. కీ॥శే॥ సయ్యద్ హామిద్ షాహ్ గారికి కూడ ఈ స్వప్నము వినిపించితిని. అల్ హందలిల్లాహ్ హుజూర్ స్వయముగా ముస్లేహ్ మౌవూద్‌నని ప్రకటించారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ స్వయముగా ఈ ప్రకటణ 1944 సం॥లో చేసిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ గారి జీవితములోనే మీరు ఖలీఫతుల్లాహ్, ముస్లేహ్ మౌవూద్ అని నాకు నమ్మకము కలిగెను.

(అల్ ఫజల్ ఖాదియాన్ సంచిక 32, సంఖ్య 44, ఫిబ్రవరి 20, 1944. పుట 19)

అదే విధముగా మరో మహనుభావులు గౌ॥ సూఫి ముతీవుర్రహ్మాన్ బంగాలీ గారు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ పేరున ఒక ఉత్తరములో ఇట్లు వ్రాసిరి. నేను స్వప్నములో ఇట్లు చూచితిని. పండుగ వాతవరణము నెలకొన్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక అతి పెద్ద ఎత్తైన ప్రదేశములో నిలబడి తెల్ల చొక్కా ధరించి ఖుత్బా ప్రసంగించుచున్నారు. ఖుత్బా ముగిసిన తరువాత కరచాలనం చేయుటకు నేను ముందుకు అడుగు వేయగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బదులు హుజూరే అన్వర్ అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని ఉన్నారు. ఈ స్వప్నమును నేను కేప్టన్ డా॥ బద్రుద్దీన్ గారికి, నా సోదరులైన గౌ॥ మౌల్వీ జిల్లుర్రహ్మాన్ ముబల్లిఘ్ బంగాల్ గారికి తెలిపితిని. హజ్రత్ అమీరుల్ మోమినీన్ గురించి మసీహ్ మౌవూద్ భవిష్యవాణిలో అతడు అందములో నీ పోలికలు కల్గి ఉండునను విషయము నీకు చూపబడినదని మౌల్వీ జిల్లుర్రహ్మాన్ గారనిరి.

(అల్ ఫజల్ ఖాదియాన్ సంచిక 32, సంఖ్య 199, ఆగస్టు 25, 1944. పుట 2)

మరల హజ్రత్ షేక్ ఇస్మాయిల్ సర్సావీ గారిట్లు తెల్పిరి. భవిష్యవాణిలో ప్రస్తావించబడిన బాలుడు మియాఁ మహమూద్‌యే నని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అన్నట్లు మేము చాలా సార్లు విన్నాము. వారింకా ఇట్లు అన్నట్లు కూడ మేము విన్నాము. మియాఁ మహమూద్‌లో ఎంత ధార్మిక ఉద్రేకము ఉన్నదనగా కొన్ని సార్లు నేను అతని కొరకు దుఆ చేస్తాను.

(అల్ హకం, డిసంబర్ 28, 1939, ఖాలిద్ మాస పత్రిక హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) సంచిక, జూన్, జులై 2008పుట 38)

అల్లాహ్ తాలా చెప్పనంత వరకు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహు తానే ముస్లేహ్ మౌవూద్‌నని ప్రకటించుకోలేదు. ప్రకటించాలని స్పష్టమైన అనుమతి లభించినప్పుడే ప్రకటించిరి. అప్పుడు వారిట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రస్తావించిన అనేక సంకేతములు పూర్తి అయినందున జమాఅత్ సభ్యులు చాలా మంది ఈ భవిష్యవాణి నా గురించేనని ఎల్లప్పుడు అనేవారు. ఇలా ప్రకటించాలని అల్లాహ్ తాలా నన్ను ఆదేశించనంత వరకు నేను ప్రకటించనని అనేవాడిని. నా నోట ఈ ప్రకటనను వినే రోజు రానే వచ్చింది.

(అల్ ఫజల్ ఖాదియాన్, సంపుటి 14, సంచిక 49, సంఖ్య 40,తేది ఫిబ్రవరి 19, 1960, పుట 7)

ప్రకటణ చేసేటప్పుడు హుశ్యార్‌పూర్ సభలో వారిట్లు ప్రకటించిరి. నే న ం అల్లాహ్ తాలా ఆదేశము మేరకు ప్రమాణము చేసి ప్రకటించుచున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి ప్రకారము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నామమును భూమి అంచుల వరకు అందించవలసిన వాగ్దాత కుమారుడను నేనేనని అల్లాహ్ తాలా సూచించెను.

(అల్ ఫజల్ ఖాదియాన్, సంపుటి 12, సంచిక 47, సంఖ్య 13 తేది జనవరి 15, 1958, పుట 4)

లాహోర్ సభలో వారిట్లనిరి. ఏకేశ్వరుడైన అల్లాహ్ ప్రమాణము చేసి చెప్పుచున్నాను. అతని పేరున అసత్య ప్రమాణము చేయుట అబద్దీకుల పని. అతని పేరున అసత్యమాడు వ్యక్తి అతని శిక్ష నుండి తప్పించుకోలేడు. అల్లాహ్ తాలా ఈ నగరము లాహోర్‌లోని 13వ నెంబర్ టెంపుల్ రోడ్ షేక్ బషీర్ అహ్మద్ అడ్వకేట్ గారి గృహములో ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి నా గురించేనని నాకు తెలిపెను. ప్రపంచ నలు మూలల వరకు ఇస్లాం ప్రచారంను చేరవేయుటకు, ప్రపంచములో దైవ ఏకత్వము స్థాపితమగుటకు కారణమగు ముస్లేహ్ మౌవూద్ అలైహిస్సలాం నేనేనని నాకు వార్త అందించెను.

(అల్ ఫజల్ ఖాదియాన్, సంపుటి 12, సంచిక 47, సంఖ్య 13 తేది జనవరి 15, 1958, పుట 4)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సుమారు 50 కంటే ఎక్కువ సంకేతములను ప్రస్తావించిరి. వారి ప్రత్యేకతలను ఏ విధముగా జమాఅత్ సభ్యులు, ఇతరులు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్‌లో చూసినారో నేనిప్పుడు ప్రస్తావించెదను.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ మరణ సమయంలో హజ్రత్ సయ్యద్ అబుల్ ఫరజ్ అల్ హసనీ దమిష్కీ గారిట్లు తెల్పిరి.

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అనుహు మృతి మాకు తీవ్ర బాధను, దు:ఖమును కలిగించెను. ప్రతి అహ్మదీయునికి బాధను కల్గించెను. దమిష్క్ జమాఅత్‌నకు కూడ ప్రత్యేకముగా బాధ కల్గింది. ఎందుకనగా దమిష్క్ జమాఅత్‌ను హుజూర్ రజియల్లాహు అనుహు నేరుగా స్థాపించిరి. దానిని వారు తమ స్వహస్తాలతో ప్రారంభించిరి. వారి ప్రత్యేక శ్రద్ధ, ఆధ్యాత్మికత దమిష్క్‌కు పుష్కలముగా లభించెను. "వారి ద్వారా అనేక జాతులు శుభములు పొందును." వారిని గూర్చి అల్లాహ్ తాలా సత్యమునే పలికెను. మేము వారి (ర) దుఆల ప్రతిఫలముగా, వారి ప్రత్యేక శ్రద్ధ వలన దేవుని అనుగ్రహమును పొందినాము. మరల ఇలా వ్రాసిరి. నాకు చాలా బాగా గుర్తున్న విషయమేమనగా, నేను ఎప్పుడైన హుజూర్ గారి సన్నిధిలో దుఆ చేయమని వ్రాసినచో ఆ దుఆ స్వీకరింపు చిహ్నాములను బాహ్యాముగా, అంతర్గతముగా ఎంతో స్పష్టముగా పొందినాను. మరియు దేవుని ఈ వాణి అనగా "వెలుగు అవతరించును వెలుగు. దానిని అల్లాహ్ తన పవిత్రమైన పరిమళంతో మమేకం చేయును" వారి హక్కులో నిజమై నిలిచినది.

(అల్ ఫజల్, ఖాదియాన్, సంపుటి 20, సంచిక 55, సంఖ్య 10 తేది జనవరి 12, 1966, పుట5)

జులై 27, 1944వ సం॥నాటి అల్ ఫజల్‌లో గౌ॥ ముహమ్మద్ మోహైల్ గారి ఒక స్వప్నమును గూర్చి ఈ విధముగా వ్రాయబడింది. ముహమ్మద్ మోహైల్ అహ్మది గారు కమాల్ డేరా నుండి హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని సన్నిధికి తమ అహ్మదియేతర మిత్రుడు ముహమ్మద్ అక్రం గారి స్వప్నంను ఈ విధముగా వ్రాసి పంపెను. అతడు నేటి వరకు అహ్మదియ్యత్‌ను స్వీకరించలేదు. హుజూర్ 1936వ సం॥ నవాబ్‌షా పట్టణమునకు వచ్చినప్పుడు ఒక రాత్రి ముందు

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609
email: javidashu123@gmail.com

నేను ఒక స్వప్నంను చూశాను. అందులో ఒక వ్యక్తి నవాబ్‌షా చక్రాల్ గోల్ ప్రాంతపు వీధి స్టేషన్ నుండి పశ్చిమ దిశగా సింహంపై సవారి చేస్తూ వస్తున్నాడు. అతడు నా సమీపంనకు రాగా అతని శరీరంపై పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు నాకు కనిపించాయి. ఇతడు ఎవరు? అని నేను అక్కడి వారిని అడిగాను. వారు ఇతడు మిర్జా మహమూద్ అహ్మద్ ఖాదియాని అని సమాధానం ఇచ్చిరి. ఇతడు ఎలాంటి వాడు ? అని నేను మరల ప్రశ్నించితిని. అందుకు వారు ఇతడు ప్రపంచములోనే అందరి కన్న గొప్ప దైవసన్నిహితుడని సమాధానం ఇచ్చిరి.

(అల్ ఫజల్, ఖాదియాన్, సంపుటి 32, సంఖ్య 174 తేది జులై 27 1944, పుట4)

హజ్రత్ మసీహ్ మౌవూద్ భవిష్యవాణి సత్యమును అల్లాహ్ తాలా ఇతరుల నుండి బహిర్గతపరచెను. ఒక గౌరవనీయ అహ్మదీయేతర విద్యావంతులు మౌల్వీ సమీవుల్లాహ్ ఖాన్ ఫారుఖీ గారు పాకిస్తాన్ ఏర్పాటు కాక ముందు సత్య ప్రకటన పేరుతో ఒక కర పత్రమును విడుదల చేసెను. అందులో వారిట్లు వ్రాసిరి.

"వారికి అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఇట్లు సమాచారమందెను. నీ జమాఅత్ కొరకు నీ సంతానం నుండే ఒక వ్యక్తిని నిలుపుదును. అతన్ని ప్రత్యేకముగా నా సామీప్యము, దివ్యవాణితో సత్కరింతును. అతని ద్వారా సత్యము అభివృద్ధి చెందును. అనేకులు సత్యమును స్వీకరింతురు. ఈ భవిష్యవాణి పదే పదే చదువుము. ఇది పూర్తి అయినదా? కాలేదా?. విశ్వాసంతో చెప్పండి. ఈ భవిష్యవాణి చేయబడినప్పుడు ప్రస్తుత ఖలీఫా ఇంకా బాలునిగానే ఉండిరి. వారిని ఖలీఫాగా నియమించాలని మిర్జా గారు కూడ ఎలాంటి వీలునామ వ్రాసి ఇవ్వలేదు. ప్రజలే ఖలీఫాను ఎన్నుకోవాలని సూచించిరి. అప్పుడు అధికులు హాకీమ్ నూరొద్దీన్ గారిని ఖలీఫాగా ఎన్నుకొనిరి. వ్యతిరేకులు భవిష్యవాణి పట్ల ఎగతాళి చేసిరి. కుమారుడు ఖలీఫా అగునని చెప్పినా కుమారుడు ఖలీఫా కాలేదు. కాని హకీమ్ గారు మృతి చెందిన తరువాత మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ గారు ఖలీఫా గా ఎన్నుకోబడిరి. వారి కాలంలో అహ్మదియ్యత్ ఆశ్చర్యకరముగా అభివృద్ది చెందినదని అనుటలో ఎలాంటి సందేహం లేదు. కనుక ఈ భవిష్యవాణి అన్ని విధాలా పూర్తి అయినదని స్పష్టమైనది.
(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 286-287ప్రచురణ ఖాదియాన్ 2007)

భారతదేశ ముస్లిమేతర సిక్ జర్నలిస్ట్ 'రంగీన్ అమృతసర్" పత్రిక సంపాదకులు అర్జున్ సింగ్ ఇట్లు ఒప్పుకొనిరి. మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ గారు అనగా ప్రస్తుత ఖలీఫా ఇంకా బాలునిగానే ఉన్నసమయంలో మిర్జా గారు 1901 సం॥లో ఇట్లు భవిష్యవాణి చేసిరి.

నీకొక కుమారుడు పుట్టునని శుభవార్త నందించెను. - ఒక రోజు నా ప్రియునిగా మారును.

ఆ చంద్రుని నుండి చీకటి దూరం చేయుదును. -ఒక ప్రపంచమునే త్రిప్పెనని చూపింతును.

శుభవార్త కాదు హృదయ ఆహారమందించెను.- నా శత్రువులను అమమానపరచిన అల్లాహ్ పవిత్రుడు.

నిస్సందేహముగా భవిష్యవాణి ఆశ్చర్యమును కలిగించినది. 1901 సం॥లో మిర్జా బషీరుద్దీన్ మహమూద్ గారు అంతగా పెద్ద పండితులు కారు, గొప్ప విద్యావంతులు అంతకన్న కారు. వారి రాజకీయ విశిష్టత కూడ బహిర్గతము కాలేదు. అప్పుడు నీ కుమారుడు అట్లుండును, ఇట్లుండుననుట తప్పక ఏదో ఆధ్యాత్మిక శక్తికి నిదర్శనం. మిర్జాగారు ఒక సంస్థను స్థాపించినందున నా తరువాత నా కుమారుడు నా పీఠాధిపతి అగునని మిర్జాగారికి ఆలోచన కలిగి ఉండవచ్చునని అనవచ్చును. కాని ఈ ఆలోచన కూడ తప్పే. ఎందుకనగా ఖలీఫా నా కుటుంబము లేదా నా సంతానము నుండే కావాలని మిర్జాగారు ఖిలాఫత్‌కు ఎలాంటి షరతు పెట్టలేదు. మొదటి ఖలీఫాకు మిర్జా గారి కుటుంబముతో ఎలాంటి సంబంధము లేకుండెను. మౌల్వీ హకీమ్ నూరొద్దీన్ తరువాత మరో వ్యక్తి ఖలీఫా అయ్యే అవకాశముండెను. అప్పుడు కూడ మౌల్వీ ముహమ్మద్ అలి అమీర్ జమాఅత్ లాహోర్ గారు కూడ ఖిలాఫత్‌నకు అభ్యర్థిగా ఉండిరి. కాని అధికులు మిర్జా బషీరుద్దీన్ గారికి ప్రాధాన్యతనిచ్చిరి. ఈ విధముగా వారు ఖలీఫాగా ఎన్నుకోబడిరి. పెద్ద మిర్జా గారిలో ఏదేని ఆధ్యాత్మిక శక్తి లేనిచో నాకు ఇటువంటి లక్షణములు గల ఒక కుమారుడు జన్మించునని వారికెలా తెలిసిందనే ప్రశ్న ఉత్పన్నమగును. మిర్జా గారు పై ప్రకటన చేసినప్పుడు వారికి ముగ్గురు కుమారులుండిరి. ఆ ముగ్గురి కొరకు వారు దుఆలు చేసేవారు. కాని భవిష్యవాణి ఒక్కరి గురించే ఉండెను. ఈ భవిష్యవాణి పూర్తిగా అటులనే పూర్తి అయినట్లు మనము చూస్తున్నాము. అతడు ప్రపంచములో ఒక మార్పుకు నాంది పలికెను.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 286-287ప్రచురణ ఖాదియాన్ 2007)

ఆ కాలంలో జమాఅత్ పరిస్థితులు, ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా నేడు జమాఅత్ వద్ద ఉన్న సౌకర్యాలు ఉండేవి కావు. కాని అప్పటి పరిస్థితుల దృష్ట్యా చాలా సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అట్టి పరిస్థితులలో కూడ అల్లాహ్ తాలా అనుగ్రహముల వలన 50కుపై బడిన దేశాలలో అహ్మదియ్య జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. అన్ని ఖండాలలో జమాఅత్ వ్యాపించింది. ఇది హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) భవిష్యవాణి ప్రకారం ఇస్లాం వ్యాపించింది. ఇది కూడ కేవలం వారి సాహసోపేతమైన నిర్ణయాల ప్రతిఫలమే.

ఇస్లాం ధర్మ గొప్పదనము, దైవ గ్రంథ అద్భుతములను ప్రజలకు స్పష్టము చేయుట ఆ వాగ్దాత్త కుమారుని లక్ష్యము. భారత్, పాక్ ఉపఖండములో ప్రఖ్యాత ముస్లిం నాయకుడు కవి మౌల్వీ జఫర్ అలీ జమీన్దార్ సంపాదకులు ఈ విధముగా స్పష్టమైన పదములలో అంగీకరించుచు తమ ప్రజలతో ఇట్లనిరి. జాగ్రతగా వినుము. ప్రళయ దినము వరకు మీరు మీ అనుచరులు మిర్జా మహమూద్‌తో పోటి పడలేరు. మిర్జా మహూద్ వద్ద ఖుర్ఆన్ ఉన్నది. ఖుర్ఆన్ జ్ఞానము గలదు. మీ వద్ద ఏమున్నది. మీరు స్వప్నములో కూడ ఖుర్ఆన్ చదవలేదు. ఒక సంజ్ఞతోనే సర్వమును త్యాగము చేయుటకు సిద్ధముగా ఉన్న జమాఅత్ మిర్జా మహమూద్ గారి వద్ద నున్నది. వివిధ విద్యల నిపుణులైన ముబల్లిఘ్‌లు మిర్జా మహమూద్ దగ్గర ఉన్నారు. ప్రపంచములోని ప్రతి దేశములో అతడు పతాకమును ఎగరవేసెను.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 288ప్రచురణ ఖాదియాన్ 2007)

వాగ్దాత్త కుమారుడు సాహసోపేతుడగునని దేవుని వాగ్దానం గలదు. అంతేగాకా అతడు అంతర్గత, బహిర్గత విద్యలలో ఆరితేరునని గలదు. ఈ విషయంను గూర్చి భారతదేశంలో పేరుగాంచిన సూఫి ఖ్వాజ హసన్ నిజామి దిల్లి గారు వారి (ర) కలము యొక్క శక్తిని గూర్చి తెల్పుచు ఇట్లు వ్రాసిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ అధికముగా అనారోగ్యమునకు గురి అయ్యేవారు. కాని వారి ఏ అనారోగ్యముకూడ వారి కార్యదీక్షతలో ఎలాంటి ఆటంకమును కల్పించలేదు. వారు వ్యతిరేకతలతో కూడిన తూఫాన్‌లలో కూడ ఎంతో ప్రశాంతముగా తమ పనిని పూర్తిచేసి తన మొఘల్ వంశ లక్షణమును నిరూపించిరి. మొఘల్ వంశంలో కార్యదీక్షతలో ఒక ప్రత్యేక పట్టును కల్గి ఉన్నది. రాజకీయ పరిజ్ఞానంతో పాటు, ధార్మిక, విజ్ఞాన, వివేకంను కూడ కల్గి ఉంటారు. అంతేగాకా పోరాట విద్యలో నేర్పును కల్గి ఉంటారు. అనగా మేథోపరంగా, కలము పరంగా నైపుణ్యం గలవారు. అదే విధముగా అతడు ఖైదీల విడుదలకు కారకుడగునని వాగ్దత్త కుమారుని గూర్చి దేవుని వాగ్దానం గలదు. ఈ భవిష్యవాణి కూడ అనేక రకాలుగా పూర్తి అయినది. ఎంత వైభవముగా పూర్తి అయినదనగా మానవుని మేధస్సు కూడ కంపనం చెందునంత స్థాయిలో పూర్తి అయినది. కాశ్మీర్ స్వతంత్ర ఉద్యమము ఇందుకు ఒక ఉదాహరణ. ఎందుకనగా ఈ ఉద్యమమును విజయవంతం చేయవలసిన బాధ్యత ఆల్ ఇండియా కశ్మీర్ కమిటికి గలదు. ఈ ప్రముఖ కమిటి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఉద్యమకర్త మరియు భారత, పాకిస్తాన్‌కు చెందిన పెద్దపెద్ద ముస్లిం నాయకులు ఉదా॥ సర్ జుల్ఫీఖార్ అలి ఖాన్, డాక్టర్ సర్ ముహమ్మద్ ఎక్బాల్, ఖ్వాజా హసన్ నిజామి దిల్లి, సయ్యద్ హబీబ్ సయాసత్ ఎడిటర్ గార్ల సహకారంతో జులై 25, 1931 నాడు షిమ్లాలో ఏర్పాటు చేయడమైనది. ఈ ఉద్యమ నాయకత్వంను స్వయముగా వారు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర)కు అప్పగించిరి. వారి నాయకత్వం వలన కొన్ని వందల సంవత్సరాలుగా బానిస జీవితమును జీవిస్తున్న కశ్మీర్ ముస్లింల ప్రాథమిక హక్కులను వారికి కల్పించడం జరిగింది. అంతేగాకా అతి తక్కువ సమయంలోనే వారు స్వతంత్రపు శ్వాసను పీల్చుకోసాగిరి. వారి రాజకీయ, సామాజిక హక్కులు కూడ వారికి లభించాయి. ఆ ప్రాంతములో మొదటి సారిగా అసెంబ్లీని ఏర్పాటు చేయడం జరిగింది. అంతేగాకా ఉపన్యసించు, అభిప్రాయములను వ్యక్తపర్చు స్వాతంత్రముతో పాటు సాధ్యమైనంత వరకు వారికి అసెంబ్లీకి ప్రాతినిథ్యం


**ప్రవచనములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 20 FEB 2020 Issue No. 8.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

వహించు హక్కు కూడ లభించింది. ఫలితముగా ముస్లిం ప్రెస్ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ వైభవోపేతమైన కార్యక్రమాలను కొనియాడింది. అంతేగాకా వారిని ప్రశంసిస్తూ " ఏ కాలంలో కశ్మీర్ పరిస్థితులు క్లిష్టంగా ఉండెనో, ఆ కాలంలో ప్రజలు తమ వర్గబేధాలను వీడి మిర్జా గారిని తమ నాయకునిగా ఎన్నుకొనిరి. వారు ఉద్యమ స్ఫూర్తిని దృష్టి యందుంచుకొని ఒక ఉత్తమ నాయకున్ని ఎన్నుకున్నారు. ఒకవేళ ఆ సమయంలో వర్గబేధాలను ప్రక్కకు పెట్టి మిర్జా గారిని ఎన్నుకోనట్లైతే ఉద్యమము ఎప్పుడో నీరుగారి పోయేది. ఫలితముగా సమాజానికి చాలా పెద్ద నష్టం వాటిల్లేది" అని ప్రచురించిరి.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 289 ప్రచురణ ఖాదియాన్ 2007)

మౌలాన ముహమ్మద్ అలి జౌహర్ గారు వీరు పెద్ద రాజకీయ వేత్త మరియు విద్యావేత్త కూడ, వీరు తమ పత్రిక "హమ్‌దర్ద్" లో తేది సెప్టెంబర్ 26, 1927న ఈ విధముగా వ్రాసిరి. గౌ॥ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ మరియు వారి పటిష్ట జమాఅత్‌ను గూర్చి నా ఈ పత్రిక పుటలలో వ్రాయనిచో అన్యాయమనబడును. వారు తమ శక్తి సామర్థ్యములన్నింటిని వర్గబేధాములున్న కూడ వాటిని పట్టించుకోకుండా ముస్లిం సమాజ శ్రేయస్సు కొరకు ఖర్చు చేసిరి. వీరు నేడు ముస్లిం సమాజ రాజకీయ పరిస్థితులపై దృష్టి కేంద్రీకరిస్తూనే మరోవైపు ముస్లిం సమాజ పటిష్టతకు, ప్రచారంనకు, వ్యాపార కార్యక్రమాల వైపు కూడ దృష్టిని కేంద్రీకరించుటలో నిమగ్నమైపోయారు. ఈ పటిష్ట జమాఅత్ నడవడిక ఇస్లాం వైభవము కోసం ప్రత్యేకించి, బిస్మిల్లా మిద్దెలపై కూర్చొని ఇస్లాం కోసం సేవ చేయుచున్నామని గొప్పలు చెప్పుకుంటూ నినాదాలు చేసే స్వచ్ఛత రహితుల కోసం సాధారణముగా ఒక మార్గదర్శకంగా నిలుచును.

(ఖాలిద్ మాస పత్రిక, సయద్నా ముస్లేహ్ మౌవూద్ సంచిక, జూన్ , జులై 2008, పుట 320-321)

వారు మరల ఇలా వ్రాసిరి. మౌల్వీలు అనబడే మీరు కేవలం మిద్దెలపై కూర్చొని వాగ్దానాలు చేస్తూంటారు. కాని వీరు ఆచరించి చూపుతారు.

మరల ఒక ప్రముఖ ఖుర్ఆన్ విశ్లేషకులు అల్లామా అబ్దుల్ మాజిద్ దరియాబాది సిద్ఖ్-ఏ-జదీద్ సంపాదకులు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరణం పట్ల సంతాప సూచికను ప్రచురిస్తూ ఇలా వ్రాసిరి. అందులో వారు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఖుర్ఆన్ సేవలను ప్రశంసిస్తూ ఇట్లు వ్రాసిరి. ఖుర్ఆన్ మరియు ఖుర్ఆన్ బోధనలను అంతర్జాతీయ స్థాయిలో వ్యాపింపజేయడంలో మరియు ఇస్లాం యొక్క వైభవోపేతమైన ప్రచారం కోసం వారు చేసిన సేవలు ఎంతో సాహసోపేతమైనవి, వీటిని వారు తమ జీవితాంతము కొనసాగించిరి. అల్లాహ్ తాలా వారికి ప్రతిఫలము నొసంగుగాకా! విజ్ఞాన పరంగా వారు అందించిన ఖుర్ఆన్ యొక్క వాస్తవాలు, సత్యాలు, అనువాదాలు, విశ్లేషణలు, వాటి స్థాయి ఎంతో ఉన్నతమైన స్థాయిని ఆక్రమించుకున్నాయి.

(సిద్కే జదీద్ లక్నో, నవంబరు 18, 1965, ఫజలే ఉమర్ జీవిత చరిత్ర, సంపుటి 3, పుట 168)

ఒక అమెరికా ఫాద్రి ఒకసారి ఖాదియాన్‌కు వచ్చెను. ఈ సంఘటణ కూడ అంతర్గత, బహిర్గత విజ్ఞానములను వెల్లడించును అను దానికి ఒక నిదర్శనం. ఇది 1914వ సం॥కు చెందిన విషయం. అతడు కొంత మంది అహ్మదీయుల ముందుర చాలా ముఖ్యమైన కొన్ని ప్రశ్నలు అడిగెను. అంతేగాకా మరల ఇట్లనెను. నేను అమెరికా నుండి ఇక్కడి వరకు వచ్చాను. ఈ మధ్యలో ఎందరో ఉలమాలను కలసి ఈ ప్రశ్నలను ప్రశ్నించగా ఏ ఒక్కరు కూడ సంతృప్తికరమైన సమాధానములు ఇవ్వలేదు. కావున నేను ఈ ప్రశ్నలను మీ ఖలీఫాను అడుగుటకు వచ్చాను, వారు వీటికి ఎలాంటి సమాధానములు ఇచ్చెదరో చూచెదనని తెలిపెను. మౌల్వీ ఉమర్ దీన్ షమూల్విగారు ఈ విధముగా తెల్పిరి. ఆ సందిగ్ధముగా, సమస్యాత్మకముగా ఉన్న ప్రశ్నలను విన్న తరువాత నాలో ఈ ఆలోచనలు కలిగెను. హజ్రత్ గారు పూర్తిగా నవయువకుని దశలో ఉన్నారు. ధార్మిక విద్యను కూడ వారు క్రమబద్ధముగా నేర్చుకోలేదు. వయస్సు కూడ చిన్నది. అనుభవం కూడ చాలా తక్కువగా ఉన్నది. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఏమాత్రం ఇవ్వలేరు. ఇదే జరిగినచో ఈ జమాఅత్‌కు చాలా చెడ్డ పేరు వచ్చును. ప్రపంచీకులందరు చెవులు కొరుకుందురు. ఎందుకనగా ఒకవేళ హజ్రత్ గారు ఈ ప్రశ్నలకు సమాధానములు ఇవ్వనిచో ఈ ఫాద్రి అమెరికాకు తిరిగి వెళ్ళి అహ్మదీయుల ఖలీఫాకు ఏమియు తెలియదని, క్రైస్తవుల ముందు ఏ మాత్రం పోటికి నిలువలేడని, ఇతడు కేవలం పేరుకు మాత్రమే ఖలీఫా అని, ఏ మాత్రం పరిజ్ఞానం లేదని ప్రపంచ మంతయు ప్రచారం చేయును. ఆ మౌల్వీ గారు ఇలా ఆలోచించెను. మరల మౌల్వీ గారు ఇలా తెల్పిరి. ఇలాంటి పరిస్థితి వలన నేను చాలా సందిగ్ధంలో పడ్డాను. అంతేగాకా ఆ అమెరికా ఫాద్రి ఖలీఫాను కలువకుండా తిరిగి వెళ్ళిపోవుటకు నేను చాలా వరకు ప్రయత్నించాను. కాని నా ప్రయత్నాలన్ని విఫలమైనాయి. ఎలాగైనా కలసి వెళ్ళుతానని పట్టుబట్టడం జరిగింది. అందువలన నేను హజ్రత్ గారికి వద్దకు వెళ్ళి మిమ్ము కలుసుకొనుటకు, కొన్ని ప్రశ్నలు అడుగుటకు అమెరికా నుండి ఒక ఫాద్రి వచ్చాడు, కావున నేను ఏమి చేయవలెను అని విన్నవించెను. అందుకు హుజూర్ గారు నిర్భయముగా అతనిని తీసుకొనిరమ్ము అని ఆదేశించిరి. మరల వారిట్లు తెల్పిరి: అతనిని తీసుకొని నేను హుజూర్ వద్దకు వెళ్ళాను. వారి ఇరువురి మధ్యలో అనువాదకుడిని కూడ నేనే. అమెరికా ఫాద్రి కొంత సమయం తమ పరిచయంను వివరించాకా తన ప్రశ్నలను హుజూర్ గారిని అడిగెను, వాటిని అనువదించి నేను హుజూర్ గారికి తెల్పినాను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఎంతో ప్రశాంతముగా ఆ ప్రశ్నలను ఆలకించెను. వెంటనే అతనికి సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వడం జరిగింది. ఆ సమాధానాలను విన్న తరువాత నేనే ఆశ్చర్యపోయాను. ఆ ప్రశ్నలకు అంత వివరముగా, విశ్లేషణాత్మకముగా సమాధానములు ఇచ్చెదరని నేను ఏ మాత్రం ఊహించలేదు. ఆ సమాధానాలను నేను ఆంగ్లములో అనువదించి ఆ ఫాద్రికి వినిపించగా అతడు కూడ ఆశ్చర్యపోయెను. అంతేగాకా ఇంత వరకు ఇలాంటి వివేకవంతమైన, ఆధారభరిత సమాధానాలను నేను ఎక్కడ వినలేదని, మీ ఖలీఫా గారు చాలా గొప్ప విశ్లేషకులని, ధార్మిక ప్రపంచము పట్ల వారికి చాలా అవగాహన కలదని అంగీకరించెను. ఆపై అతడు హుజూర్ గారి చేతిని ముద్దాడి తిరిగి వెళ్ళిపోయెను.

(ఖాలిద్ మాస పత్రిక, సయద్నా ముస్లేహ్ మౌవూద్ సంచిక, జూన్ , జులై 2008, పుట 319-320)

ఫిబ్రవరి 1945వ సం॥లో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) లాహొర్‌లో గల అహ్మదియ్య ఆసుపత్రిలో ఇస్లాం ఆర్థిక వ్యవస్థ అనే అంశంపై ఎంతో ప్రభావవంతమైన ప్రసంగంనిచ్చిరి. ప్రాపంచిక విజ్ఞానం పట్ల కూడ వారికి చాలా అవగాహన కలదు. ప్రసంగం తరువాత సభాధ్యక్షుల వారు గౌ॥ లాల రాంచంద్రంచంద్ గారు ఒక సంక్షిప్త ప్రసంగం చేసిరి. అందులో వారు " నేను ఎంతో అదృష్టవంతుడనని నన్ను నేను భావించుకుంటున్నాను. ఇంతటి అరుదైన ప్రసంగంను వినే భాగ్యము నాకు లభించింది. అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి చెందుతున్నదనే విషయం నాకు ఆనందంను కల్గిస్తుంది. మీరు ఆలకించిన ఈ ప్రసంగంలో ఎన్నో క్రొత్త విషయాలు, మరెన్నో అరుదైన సూచనలు హుజూర్ గారు తెల్పినారు, ఈ ప్రసంగం ద్వారా నాకు చాలా ప్రయోజనం చేకూరింది. బహుశా మీరు కూడ ఈ విలువైన ప్రసంగం నుండి ప్రయోజనం పొంది ఉండవచ్చును. ఈ సభలో కేవలం ముసల్మానులే కాకుండ ముస్లిమేతరులు కూడ పాల్గొనడం సంతోషంను కల్గించింది.ముసల్మానుల మధ్య ముస్లిమేతరుల మధ్య సత్సంబంధాలు ఏర్పడచున్న విషయం కూడ నాకు ఆనందంను కల్గిస్తుంది. అహ్మదియ్య జమాఅత్ యొక్క అనేక మంది మహానుభావులతో నా అభిప్రాయాలను పంచుకునే అవకాశం నాకు లభిస్తూనే ఉంటుంది. ఈ జమాఅత్ ఈ దేశంనకు ప్రయోజనం చేకూర్చు విధముగా ఇస్లాంను గూర్చి ప్రచారం చేస్తుంది. ఇస్లాం ధర్మము తన శాసనంలో కేవలం ముస్లింలను గూర్చి వెల్లడించిందని, ముస్లిమేతరులను గూర్చి ఏమాత్రం పట్టించుకోలేదని నేను నమ్మేవాడిని, కాని నా ఈ ఆలోచన తప్పు అని నేడు తెలిసింది. ఈ రోజు అహ్మదియ్య జమాఅత్ ఇమాం ప్రసంగం ద్వారా తెలుసు కున్నదేమనగా, ఇస్లాం ధర్మము మానవజాతి అంతటికి సమానత్వంను గూర్చి బోధిస్తుంది. ఈ విషయంను విన్న తరువాత నేను చాలా సంతోషించాను. ఇలాంటి ఇస్లాం ధర్మమును గౌరవించడంలో మీకు ఎందుకు అభ్యంతరం కల్గుతుంది?. ఎంతో శ్రద్ధతో, ప్రశాంతగా సుమారు గంటన్నర పాటు మీరు హుజూర్ గారి ప్రసంగాన్ని విన్నారని పాశ్చాత్య దేశీయులకు తెలిసినచో భారతీయులు ఇంతగా అభివృద్ధి చెందినారా? అని వారు ఆశ్చర్యపోవుదరు. ఎంతో శ్రద్ధతో మీరు ప్రసంగంను విన్నందుకు మీ అందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. అదే విధముగా ఎంతో విలువైన ప్రసంగంనిచ్చి మన అందరికి ప్రయోజనం చేకూర్చినందున అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారికి మీ అందరి తరుపునా మరియు నా తరుపునా పదే పదే, లక్షల కొలది కృతజ్ఞతలు తెల్పుచున్నాను" అని వారు తెలియజేసిరి.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 10, పుట 495-496 ప్రచురణ ఖాదియాన్ 2007)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz